


18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





బుధవారం 6 నవంబర్ 2024 పేజీలు 11


## విద్య, వైద్యంలో...
# రాజకీయాలకు తావు లేదు
### వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ




బాలానగర్ మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని లయన్స్ క్లబ్ లో సభ్యుడుగా ఉన్న వ్యక్తి కమిట్మెంట్ తో పనిచేయడం అంత ఆశామాషి కాదని, స్వార్ధన్ని పక్కన బెట్టి సుమారు 40 సంవత్సరాలుగా నిరుపేదలకు సేవచేయడం ఎంతో అభినందనీయమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా అన్నారు. మంగళవారం బాలానగర్ లోని వై. శంకర్ లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అనేది గొప్ప చరిత్ర ఉన్న సంస్థ అని జోగిపేట ప్రాంతంలో కంటి పరీక్షలు ఎక్కువగా జరుగుతుంటాయని అన్నారు. సామాన్యుడికి సంబంధించి కేవలం రెండు ప్రధాన అంశాలు ప్రాధాన్యతను సంతరించుకుంటాయని, ప్రధానంగా విద్య, వైద్యం అన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డలకు మంచి ప్రమాణాలతో కూడిన విద్య కావాలని కోరుకుంటూ, విద్య భారం కాకూడదని ఆలోచిస్తారని అన్నారు. వైద్య సేవ ప్రభుత్వం అందించాలని ప్రతీ ఒక్క సామాన్యుడు ఆశిస్తాడని అన్నారు. విద్య, వైద్యంలో రాజకీయాలకు తావులేదని, ఏ ప్రభుత్వం ఉన్నా ఇవి తప్పకుండా చేయాల్సిన అవసరం చాలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కొప్పిశెట్టి దినేష్ కుమార్, బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ నాయకులు పులి శివకుమార్ గౌడ్, దళిత నాయకులు బందిగ నర్సింహా, సంజీవ రావు, మదన్ మోహన్, జెల్లా శివ, ఆకుల నరేందర్, బాతుల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ఆలోచన మేరకే
# కుల గణన
### నర్సారెడ్డి భూపతిరెడ్డి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అధినేత రాహుల్గాంధీ ఆలోచన మేరకే తెలంగాణ రాష్ట్రంలో సీఎం ఎనుముల రేవంతడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపడుతుందని నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుల గణనపై రాష్ట్ర స్థాయి సంప్రదింపుల సదస్సులో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వెంటనే పునః ప్రారంభించాలి



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : వక్ఫ్ బోర్డు పేరుతో రిజిస్ట్రేషన్లు ఆపడం సరికాదని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వెంటనే పునః ప్రారంభించాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులకు సూచించారు. మంగళవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ అశోక్, పద్మా నగర్ ఫేస్ -2, గణేష్ నగర్ సంక్షేమ సంఘాల సభ్యులతో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా పద్మా నగర్ ఫేస్ -2 లో వక్ఫ్ బోర్డ్ పేరుతో పైసా పైసా కూడబెట్టుకున్న స్థలాలకు, అపార్ట్మెంట్లకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలుపుదల చేయడం సరికాదని అన్నారు. వక్ఫ్ బోర్డు సమస్యతో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఆర్, డిఐజి లతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వెంటనే పునః ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పద్మా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తి రెడ్డి, గణేష్ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు దుర్గారావు, పద్మా నగర్ ఫేస్ -2, గణేష్ నగర్ వాసులు సతీష్ రెడ్డి, సత్యం, ఓబుల్ రెడ్డి, అప్పారావు, రామారావు, సత్యనారాయణ, ప్రసాద్, వెంకట్ రావు, ప్రకాష్, రంగారావు, రాజేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ సభకు ఎమ్మెల్యే



శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : తెలంగాణలో జరగనున్న సమగ్ర కులగణన సర్వేలో భాగంగా బోయిన్ పల్లిలో జరిగిన సమీక్షా సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ వాహన శ్రేణితో పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ప్రారంభించనున్న సమగ్ర కులగణనపై ప్రజలు, మేధావులు, పౌర హక్కులు, విద్యార్థి, కుల సంఘాల నేతలు, వివిధ సామాజిక వర్గాల వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలకడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బయలు దేరడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపట్టడం చాలా గొప్ప విషయం అని, ఎన్నో ఏండ్ల కల నేటితో నెరవేరుతుందని, సమగ్ర కులగణన చేపట్టడం హర్షించదగ్గ విషయం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

# నార్త్ హైదరాబాద్‌కు మెట్రో సౌకర్యం కల్పించక పోవడం అన్యాయం

## ప్రభుత్వ నిర్లక్ష్యంపై మెట్రో సాధన సమితి నిరసన




ఆల్వాల్ మేజర్ న్యూస్ : నార్త్ హైదరాబాద్ను మెట్రో ఫేజ్ 2 అభివృఎద్ధి ప్రణాళిక లో చేర్చక పోవడం అధిక జనసాంద్రత కలిగిన మేడ్చల్, ఆల్వాల్ –శ్యామిర్పేట్ ప్రాంతాలను అన్యాయంగా వదిలివేయడాన్ని నిరసిస్తూ, మెట్రో సాధన సమితి సభ్యులు బోయిన్పల్లి లోని కాంగ్రెస్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. నిరసనకారులు నార్త్ హైదరాబాద్, ఒక ముఖ్యమైన అభివృఎద్ధి చెందుతున్న ప్రాంతంగా ఉన్నప్పటికీ, మెట్రో సౌకర్యం వంటి మౌలిక వసతుల నుండి పూర్తిగా విస్మరించబడిందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు మెట్రో సౌకర్యం లభించడం ప్రాథమిక హక్కు అని, ఇది ప్రత్యేక హక్కుగా కాదు, అన్ని ప్రాంతాలకు సమానంగా ఉండాలని ప్రభుత్వం భావించవలసి ఉందని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ మౌలిక వసతుల కేటాయింపులో నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుందని వారు ఆరోపించారు.పోలీసులు జోక్యం చేసుకుని, నిరసనకారులను అదుపులోకి తీసుకుని బోయిన్పల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ నిరసనలో ప్రముఖంగా పాల్గొన్నవారు వి. మహేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, జార్జ్, మోహన్ రెడ్డి. నిరసనలో పాల్గొన్న సమితి సభ్యులు తమ డిమాండ్ ను మరోసారి వినిపించారు.నార్త్ హైదరాబాద్ ప్రాంతాలను మెట్రో ఫేజ్ 2లో చేర్చాలని, ఈ ప్రాంతానికి తక్షణం మెట్రో సౌకర్యం కల్పించాలని, ఈ విషయం లో ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మా డిమాండ్ స్పష్టమైనది ప్రతి ఒక్కరికీ సమానమైన మౌలిక వసతులు అందించాలన్నది ప్రభుత్వ నిర్ణయంగా ఉండాలి అని అన్నారు.. నార్త్ హైదరాబాద్ ప్రజలు మెట్రో సౌకర్యం సమాణం గా పొందెందుకు అర్హత కలిగి ఉన్నారు, అని సమితి ప్రతినిధులు వి.మహేందర్ రెడ్డి అన్నారు.మెట్రో సాధన సమితి ప్రభుత్వం ఈ అసమానతను వెంటనే పరిష్కరించాలని, హైదరాబాద్లోని అన్ని ప్రాంతాలకు సమానమైన అభివృఎద్ధి సాధ్యమౌతుందని అదే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు ఉండాలని వారు కోరారు

# తప్పిపోయిన నాలుగేళ్ళ పసి బాలుడి కిడ్నాప్ కేసును ఛేధించిన అఫ్జల్‌గంజ్ పోలీసులు

## కేవలం 12 గంటల్లో కిడ్నాప్‌కు పాల్పడిన నిందితుడిని పట్టుకున్న అఫ్జల్‌గంజ్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఓ నాలుగేళ్ళ పసి బాలుడిని కిడ్నాప్ చేసిన నిందితుడిని కేవలం 12 గంటల్లోనే పట్టుకుని,అతనినుంచి పసి బాలుడిని కాపాడి, పసి బాలుడి తల్లికి అప్పగించిన సంఘటన మంగళవారం అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. మంగళవారం అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి. కె. శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం....మల్లేపల్లి మాన్‌గార్ బస్తీకి చెందిన రుబీనా బేగం (28)కు ఒక కూతురు,ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె భర్త మహ్మద్ సద్దాం తాగుడుకు బానిసై, గత మూడు నెలలక్రితం యాసిడ్‌ను సేవించడంతో ఆమె కుటుంబంలో పలు సమస్యలు తలెత్తినట్లు ఏ.సి.పి. తెలిపారు. వైద్యంకోసం ఉస్మానియా ఆసుపత్రికి ఆమె భర్త తన నాలుగేళ్ళ పసిబాలుడు అయిన మహ్మద్ షోయబ్‌ను సోమవారం ఉదయం 11.00 గంటలకు వెళ్ళాడు. సాయంత్రం ఆరు అయినప్పటికి, ఇంటికి,భర్త,తన నాలుగేళ్ళ పసిబాలుడు రాకపోవడంతో, హుటాహుటీన ఆమె ఉస్మానియా ఆసుపత్రివచ్చికిరాగా, వెయిటింగ్ హాల్‌లో ఆమె భర్త తాగిన మైకంలో పడి ఉన్నట్లు క నిపించాడు. అయితే, ఆమె నాలుగేళ్ళ పసి బాలుడుమాత్రం భర్తవద్ద కనిపించకపోయేసరికి ఆమె భార్య తీవ్ర భయాందోళనకు గురిఅయి,ఆసుపత్రి అంతటా తన చిన్నారి పసిబాలుడికి కోసం ఏంత వేతికిన కానరాకపోవడంతో, వెంటనే అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కువెళ్ళి పసి బాలుడి అదృశ్యం గురించి నేరుగా ఫిర్యాదు చేసిందని ఏ.సి.పి. తెలిపారు. . కేసును నమోదు చేసుకున్న తమ పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడి, నాలుగేళ్ళ పసిబాలుడి ఆచూకికోసం సి.సి.కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించినప్పటికి పసిబాలుడి ఆచూకి కానరాలేదు. చిట్టచివరికి సి.సి.కెమెరాలను పరిశీలిస్తుండగా,డబీర్‌పురా ఫ్లయి ఓవర్ బ్రిడ్జి ప్రాంతంగా ఓ వ్యక్తి పసిబాలుడిని భుజంమీద ఉంచుకుని వెళ్ళుతుండగా, తమ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి, ఆ ప్రాంతానికివెళ్ళి,పసి బాలుడిని ఏత్తుకుని వెళ్ళుతున్న వరంగల్ ప్రాంతంలోని టీచర్స్ కాలనీకి చెందిన లేబర్‌గా పనిచేస్తున్న షేఖ్ రఫీఖ్ (35)ను అరెస్టుచేసి, అతనివద్దనుంచి పసి బాలుడిని స్వాధీనం చేసుకుని, కేవలం 12 గంటల్లోనే పసి బాలుడి తల్లికి క్షేమంగా అప్పగించారని ఏ.సి.పి. శంకరయ్య తెలిపారు. కేవలం 12 గంటల్లోనే తప్పిపోయిన నాలుగేళ్ళ పసి బాలుడి ని కిడ్నాప్ చేసిన నిందితుడిని అరెస్టుచేసి, క్షేమంగా పసి బాలుడి తల్లికి అప్పగించినందుకుగాను ప్రత్యేకంగా ఇన్‌స్పెక్టర్ జి. లింగేశ్వర్‌రావు,డి.ఎస్.ఐ. పి. రాంకిషన్,క్రైమ్ పోలీసు సిబ్బంది బి. శ్రీకాంత్,మహ్హ సులేమాన్,జి. శ్రీకాంత్,కె. విశాల్ కుమార్,మహ్మద్ ఆదిల్ అహ్మద్,డి. చంద్రశేఖర్,ఉదయ్‌కుమార్,మహ్మద్ అసద్ ఖాద్రీలను ప్రత్యేకంగా ఈస్ట్ జోన్ డి.సి.పి. బాలస్వామి అభినందించి, వారికి తగిన రివార్డును అందిస్తున్నట్లు ప్రకటించారని ఆయన చెప్పారు. ఈ కేసును ఈస్ట్ జోన్ డి.సి.పి. బి. బాలస్వామి పర్యవేక్షణలో, అదనపు డి.సి.పి. జె. నర్సయ్య ఆధ్వర్యంలో కేవలం 12 గంటల్లోనే నాలుగేళ్ళ పసి బాలుడి కిడ్నాప్ కేసును ఛేధించడం జరిగిందని ఏ.సి.పి. తెలిపారు.

# రాహుల్ గాంధీకి ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన కోసం ఇంటింటి సర్వే ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం బోయిన్ పల్లి లోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మల్కాజిగిరి నుంచి కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు ఆనంద్ బాగ్ లోని మైనంపల్లి హన్మంతరావు క్యాంప్ కార్యాలయం నుంచి కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా బయలుదేరి బోయినపల్లి కి చేరారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ బోయిన్పల్లి లోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు ఎస్ఆర్ ప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని, సీనియర్ నాయకులు బీకే శ్రీనివాస్, జీఎన్ వీ సతీష్ కుమార్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, కన్నెమళ్ళ నాగ రాజు, ఉమేష్ సింగ్, పోతుల వినోద్ యాదవ్, సనాది శంకర్, సిరిగిరి రాజు,ఆగమయ్యాగౌడ్, ఆశ, విజయ లక్ష్మి, బాలరాజు యాదవ్, ధరణి కుమార్, షకిల్ తదితరులు పాల్గొన్నారు

# సెల్‌ఫోన్‌ల రికవరీలో ముందు వరుసలో నిలిచిన ఎల్బీనగర్ పీఎస్

హయత్ నగర్, మేజర్ న్యూస్: పోగొట్టుకున్న సెల్ఫోన్లరికవరీలో ఎల్బీనగర్పోలీస్టేషన్ముందు వరుసలో నిలిచింది. సీఈఐఆర్పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీలో రాచకొండ కమిషనరేట్లో ఎల్బీ నగర్ డివిజన్ లోని సరూర్నగర్, ఎల్బీ నగర్ పోలీస్టేషన్లు వరుసగా 1, 2వ స్థానాల్లో నిలిచిన్లు అధికారులు తెలిపారు. మంగళవారం పోర్టల్ద్వార రికవరీ చేయడంలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు రాష్ట్ర ఎస్హెచ్వోలకు హైదరాబాద్డీజీపీ కార్యాలయంలో ప్రశంసా పత్రాలు అందజేశారు.




# రాష్ట్రంలో సమగ్ర కులగణన నిర్వహించడం హర్షణీయం

## పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్; తెలంగాణలో జరుగనున్న సమగ్ర కులగణన సమీక్షా సమావేశంలో భాగంగా బోయిన్ పల్లి లో జరుగనున్న రాహుల్ గాంధీ సమీక్షా సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ భారీ వాహన శ్రేణిలతో బయలుదేరి వెళ్ళారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపట్టడం చాలా గొప్ప విషయమని అన్నారు. అదేవిధంగా ఎన్నో ఏండ్ల కళ నెటీతో నెరవేరుతుందని, సమగ్ర కులగణన చేపట్టడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

## ఈనెల 9వ తేదిన నిర్వహించే మాల –మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లపై ప్రత్యేక సన్నాహక సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఈనెల 9వ తేదిన ఏస్సీ వర్గీకరణను నిరసిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభను దిగ్విజయం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సమ్మేళనం ప్రతినిధులు కన్వీనర్ లకుమాళ్ళ మారయ్య,గ్రూప్–1 అధికారి బాలచందర్,రిటైర్డు తహసిల్దార్ ఎస్.పి.ఆర్.మల్లేష్‌కుమార్,హనుమండ్లు కృష్ణ, అంగధకుమార్,గోరంటీ యాదయ్య,ఆర్టీసి డి.వి.ఎం. రాములు,సంగి, హయత్‌నగర్ సంగి జంగంలు పేర్కొన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం తుర్కగూడెం గ్రామంలో సుమారు 100 మందితో ప్రత్యేకంగా బహిరంగ సభను విజయవంతం చేసేందుకుగాను ప్రత్యేకంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మహిళలు,పురుషులు, యువకులు,ఉద్యోగులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. భారీ బహిరంగ సభను దిగ్విజయం చేసేందుకు పెద్ద సంఖ్యలో ఇబ్రహీంపట్నంకు తరలివచ్చి, కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వారు కోరారు.

## చుడిబజార్‌లోని సంత్ శిరోమణి శ్రీకేమ్‌దాస్ మఠ్‌లో ఘనంగా అన్నకూట్ కార్యక్రమం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః చుడిబజార్‌లోని సంత్ శిరోమణి శ్రీకేమ్‌దాస్ మహరాజ్ మఠ్‌ల్‌లో సోమవారం రాత్రి అన్నకూట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సుమారు 8వేల మందివరకు భక్తులు శ్రీకేమ్‌దాస్ మఠ్‌కు తరలివచ్చి,అన్నకూట్ కార్యక్రమంలో పాల్గొన్న భోజనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మఠ్‌లోనున్న శ్రీ రంగనాథస్వామి, శ్రీరాధా,కృష్ణలు,శ్రీహనుమాన్,సంత్ శిరోమణి శ్రీ కేమ్‌దాస్ మహరాజ్‌లను భక్తులు ముందుగా దర్శించుకుని,ప్రత్యేక పూజలుచేసి, అనంతరం అన్నకూట్ కార్యక్రమంలో పాల్గొని భోజనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మఠ్ పూజారి,సంఘ సేవకుడు ఓంప్రకాష్‌సింగ్‌లు ప్రత్యేకంగా డా. ప్రేమ్‌ప్రకాష్ శర్మను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ డా. అజీత్ అలియాస్ ప్రమోద్‌కుమార్,ఫోటో జర్నలిస్ట్ ప్రద్యుమ్నా మిశ్రా,సీనియర్ జర్నలిస్ట్ గోగికార్ శ్రీనివాస్‌జీ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గన్‌ఫౌండ్రీలో ముమ్మరంగా సాగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఇస్సామియా బజార్ లో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గోల్కొండ జిల్లా అధ్యక్షులు పాండు యాదవ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదులో బిజెపి పార్టీ చరిత్ర సృష్టించాలన్నారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశం విశ్వ గురువుగా పేరొందడం భారతీయులుగా మనకు గర్వకారణం అన్నారు. దేశం కోసం, ధర్మ పరిరక్షణ కోసం బిజెపి సభ్యత్వాన్ని ప్రజలు విస్తృతంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో మహిళా మోర్చా నేతలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు మహిళలు విస్తృతంగా బిజెపి సభ్యులుగా చేరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది మహిళలు బిజెపి సభ్యత్వాన్ని తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్ భిష్వ, మహిళా మోర్చా అధికార ప్రతినిధి నిత్యపారిక్ జి, సంజయ్ గనాటి, జ్ఞానేశ్వర్, రాకేష్ ,సురేష్ ,శ్యామ్ రావు, సురేందర్ శర్మ ,చంద్రశేఖర్, శ్రీకాంత్ ,అరుణ్ జ్యోతి, కరుణ యాదవ్, కావ్య, ప్రంచి జైన్, రేఖ, మౌనిక, లక్ష్మి ,సంగీత ,చంద్రకళ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి జెండాలు పక్కన పెట్టాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జే ఏ సీ ఆధ్వర్యంలో 8 ఆటో సంఘాలు ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించాయి.13 డిమాండ్స్ ను ప్రభుత్వం ముందు ఉంచింది.ఏఐటీయూసీ , బీ ఆర్టీయూ ,సీఐటీయూ ,టీ యూసీఐ..తదితర సంఘాలు ఈ ధర్నాలో పాల్గొన్నాయి. స్థానిక ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ యువ నేత జయ సింహా ఏర్పాటు చేసిన ఆటోలో తెలుగుతల్లి ఫ్లైఓవర్ నుండి ధర్నా చౌక్ వరక్షు ఆటోలో వచ్చారు.ఆటో డ్రైవర్లు ధర్నాకు సంఘీభావం తెలిపారు.ఈ ధర్నాకు బీ ఆర్ ఎస్ శ్రేణులు తరలి వచ్చాయి. ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు.బీ ఆర్ ఎస్ నేతలు ధర్నాకు సంఘీభావం తెలిపారు.

మాజీ మంత్రి కెటీఆర్ మాట్లాడుతూ జెండాలు పక్కంబెట్టి ఒకే ఎజెండాగా ఉద్యమించి ప్రజాసమస్యల సాధనకు ముందుకు రావాలని ఈ ధర్నానే స్ఫూర్తి అని పేర్కొన్నారు.కాంగ్రెస్ తాను ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు.ఆటో డ్రైవర్ల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.సిద్ధిపేట సూర్యాపేట తదితర ప్రాంతాలనుండి కూడా ఆటో డ్రైవర్లు తరలివచ్చారు.వెంకటేష్ ,సలీం , శ్రీ కాంత్ ,మారన్న, సత్తిరెడ్డి , ప్రవీణ్..తదితర జే ఏ సీ నేతలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వేదికగా దేశంలోనే మొట్టమొదటి ఎక్స్ పీరియన్స్ సెంటర్ స్టోర్‌ను ప్రారంభించిన "విక్టర్"

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రపంచంలోనే టాప్ -2 బ్యాడ్మింటన్ బ్రాండ్ "విక్టర్ రాకెట్స్" హైదరాబాద్ లోని కొండాపూర్ వేదికగా భారతదేశపు మొట్టమొదటి ఎక్స్పీరియన్స్ సెంటర్ను ప్రారంభిస్తోంది. తైపీ తైవాన్లో 1968లో స్థాపించబడిన ఈ బ్రాండ్ నగరంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్నారనీ నిర్వాహకులు తెలిపారు.విక్టర్ ఎక్స్పీరియన్స్ సెంటర్ స్టోర్ లోపల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టు వినూత్నమైన షోరూమ్ ను ప్రదర్శిస్తుందన్నారు. ఈ ఎక్స్పీరియన్స్ సెంటర్ను విక్టర్ బ్యాడ్మింటన్ స్టార్స్, ఒలంపియన్ క్రీడాకారులు అశ్విని పొన్నప్ప, హెచ్ఎస్ ప్రణయ్‌తో పాటు స్వయంగా బ్యాడ్మింటన్ ఔత్సాహికురాలు ప్రముఖ భారతీయ సినీతార రెజీనా కసాండ్రాతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎ.పి. జితేందర్ రెడ్డి (మాజీ పార్లమెంటు సభ్యులు, న్యూఢిల్లీలోని తెలంగాణ ప్రభుత్వానికి ప్రస్తుత ప్రత్యేక ప్రతినిధి మరియు సలహాదారులు - క్రీడా వ్యవహారాలు), తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె. శివ సేనా రెడ్డి పాల్గొన్నారు.

జర్మనీ, ఇండోనేషియా, జపాన్, థాయ్లా లాండ్, చైనాతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ శాఖలతో పాటుగా భారతీయ వినియోగదారులకు కూడా తైవాన్ ఆధారిత బ్యాడ్మింటన్ బ్రాండ్ ఉత్పత్తులైన దుస్తులు, గ్రిప్స్, కిట్ బ్యాగ్లు, రాకెట్లు, షూలు వంటి నాణ్యమైన బ్యాడ్మింటన్ పరికరాలను అందించడానికి భారత మార్కెట్లోకి ప్రవేశిస్తోంది. ఇందులో షటిల్ కాక్స్, స్ట్రింగ్స్ ఇతర బ్యాడ్మింటన్ సంబంధిత ఉత్పత్తులు ఉన్నాయి.

విక్టర్ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా 427 షోరూమ్లను కలిగి ఉండగా... భారతదేశంలో మాత్రం ఇది మొట్ట మొదటి ఎక్స్ పీరియన్స్ సెంటర్ కావడం విశేషం, ఈ సందర్భంగా... విక్టర్స్ భారత జనరల్ మేనేజర్ 'బెన్ హ్సియంగ్' మాట్లాడుతూ.... "భారతదేశంలో ఇదే మా మొదటి అధికారిక ఎక్స్ పీరియన్స్ సెంటర్, ఈ వేదికగా విక్టర్ కస్టమర్లు ఉత్పత్తులను ఎక్స్పీరియన్స్ చేస్తారు. ఈ అనుభవం ఉత్తపత్తులపై వారికున్న నమ్మకాన్ని ధృవపరుస్తుంది. కస్టమర్లు బ్యాడ్మింటన్ ఉత్పత్తులను కొనే ముందు స్వయంగా ఒకసారి పరిశీలించుకునే అవకాశాన్ని ఈ వేదిక కల్పిస్తుంది' తెలిపారు.




విక్టర్ బ్రాండ్ భారతీయ బ్యాడ్మింటన్ స్టార్స్, ఒలింపియన్స్ అయినటువంటి ఆశ్విని పొన్నప్ప, ఏ ప్రణయ్ కి అధికారిక స్పాన్సర్ కూడా వ్యవరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అశ్విని మాట్లాడుతూ... 'విక్టర్ ద్వారా భారతదేశపు మొదటి ఎక్స్ పీరియన్స్ సెంటర్ను చూడటం పట్ల ఎంతో సంతోషంగా ఉంది. ఈ సెంటర్ సంబంధిత ఉత్పత్తులను కొనుగోలు చేసే ముందు కస్టమర్లు నిర్ణయం తీసుకోవడంపై దృష్టి సారిస్తుంది. ఇక్కడ వినియోగదారులు తమకు సరిపోయే ఖచ్చితమైన ఉత్పత్తులను ఎంచుకోవడానికి రాకెట్లు, గ్రిప్లు, స్ట్రింగ్లు తదితర ఉత్పత్తులను ముందే ప్రయత్నించవచ్చ"ని వివరించారు.



కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్క్ అభివృద్ధి మరమ్మత్తు పనులను మంగళవారం అధికారులతో కలసి స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్ లో ఉన్న జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పార్కును పూర్తిగా అభివృద్ధి చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చేందుకు తగిన చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఈఈ నాగేందర్,డీఈ రూప,ఏఈ స్రవంతి,వర్క్ ఇన్స్ పెక్టర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఇండియా గేమ్ డెవలపర్ కాన్ఫరెన్స్-24

## ఈనెల 13-15 తేదీల్లో హెచ్ఐసీసీలో 3 రోజుల కాన్ఫరెన్స్




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : ఇండియా గేమ్ డెవలపర్ కాన్ఫరెన్స్(ఐడీజీసీ) తన 16వ వార్షిక ఎడిషన్‌లో ముందుకు తీసుకు వస్తున్నట్లు జీడీఏఐ అధ్యక్షుడు శ్రీధర్ ముప్పిడి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దక్షిణాసియాలో అతిపెద్ద, పురాతనమైన ఈ సదస్సు నవంబర్ 13 నుంచి 15 వరకు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరగనుందన్నారు. 5 వేల మంది ఆహ్వానితులు, 250 మంది పైచిలుకు వక్తలు ఇందులో పాల్గొంటారని తెలిపారు. దాదాపు 150 సెషన్లలో జరిగే ఈ సదస్సు గేమింగ్ సెక్టార్‌లో లోతైన విషయాలను తెలియ జేయనుందని పేర్కొన్నారు. గేమింగ్ ఇండస్ట్రీలో దిగ్గజం జోర్డాన్ వీస్‌మాన్ వంటి ప్రముఖులు ముఖ్య వక్తలుగా ఖాయమైన నేపథ్యంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఈవెంట్‌కు ఇది మరింత ఆకర్షణను జోడిస్తోందన్నారు.ఆర్‌పీజీ ఇండస్ట్రీలోని దీర్ఘకాల ఫ్రాంచైజీలైన బాటిల్‌టెక్, మెచ్‌వారియర్, షాడోరన్ సృష్టికర్తగా జోర్డాన్ పేరు గడించారని తెలిపారు. ఈ సం. ఇండియా గేమ్ డెవలపర్ కాన్ఫరెన్స్(ఐజీడీసీ) గతంలో కంటే భారీగా ఉంటుంది. ఇది తాజా గేమ్‌లు, సాంకేతికతను ప్రదర్శించే 100కి పైగా బూత్‌లను కలిగి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అవార్డ్స్ నైట్, ఇండీ ఇనిషియేటివ్, పాలసీ రౌండ్ టేబుల్‌లు, వర్క్‌షాప్ కూడా ఉంటాయన్నారు.

# మిథానిలో విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ -2024 కార్యక్రమం

## విజిలెన్స్ ఇన్ హౌస్ మ్యాగజైన్ విడుదల చేసిన సిఎండి డాక్టర్ ఎస్.కె. ఝా




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ -2024 ప్రారంభ సెషన్ సందర్భంగా, మిధాని డైరెక్టర్ల ద్వారా పనుల సేకరణ "కోసం ఒక మాన్యువల్ విడుదల చేయబడింది. సమగ్రతా ప్రతిజ్ఞను మిధాని సిఎండి డాక్టర్ ఎస్.కె. ఝా, ప్రారంభించారు. అక్టోబరు 28 న ప్రారంభ కార్యక్రమంలో డైరెక్టర్ (ఫైనాన్స్) ఎన్.గౌరీ శంకరరావు, డైరెక్టర్ (ప్రొడక్షన్, మార్కెటింగ్) టి. ముత్తుకుమార్, పాల్గొన్నారు.ఈ సంవత్సరం థీమ్‌పై ఈవెంట్‌ల శ్రేణి అంటే "దేశం యొక్క శ్రేయస్సు కోసం సమగ్రత సంస్కృతి సత్యనిష్ఠకు సంస్కృతికి రాష్ట్రానికి సమృద్ధి,ఈ వీక్ ఉద్యోగుల కోసం నిర్వహించబడింది. "అవినీతి నిరోధక డ్రైవ్","గూడ్స్,సబ్-కాంట్రాక్టింగ్ కోసం మిధాని ప్రొక్యూర్‌మెంట్ మాన్యువల్ 2023 "స్టాండింగ్ ఆర్డర్‌లు"వంటి అంశాలపై వివిధ క్విజ్ పోటీలు ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహించబడ్డాయి. సివిసి ఆదేశాలకు అనుగుణంగా,అవినీతికి వ్యతిరేకంగా పోరాడేందుకు సమాజంలోని వాటాదారులను ప్రోత్సహించడానికి వెండర్ మీట్ (ఆన్‌లైన్), కస్టమర్ ఫిర్యాదుల పరిష్కార సెషన్ (ఆన్‌లైన్),మిధాని హైదరాబాద్ ప్లాంట్ పరిసరాల్లో 4-కిమీ వాకథాన్ నిర్వహించబడ్డాయి. మిధాని విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ అభ్యర్థన మేరకు, బిపిడిఎవి స్కూల్, మిథాని టౌన్‌షిప్ యాజమాన్యం ,వారంలో ఔట్రీచ్ కార్యకలాపాల లో భాగంగా విద్యార్థుల మధ్య పోస్టర్ మేకింగ్, ఎస్సే రైటింగ్,స్లోగన్ రైటింగ్ పోటీలను నిర్వహించింది. ఈ వారోత్సవం సోమవారం వాలెడిక్టరీ ప్రోగ్రామ్‌తో ముగిసింది. కార్యక్రమంలో మిథాని సిఎండి డాక్టర్ ఎస్.కె. ఝా, డైరెక్టర్ (ఫైనాన్స్),గౌరీ శంకరరావు, డైరెక్టర్ (ప్రొడక్షన్, మార్కెటింగ్) ముత్తు కుమార్ మిథాని సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఇన్ హౌస్ మ్యాగజైన్ "జాగృతి" విడుదల చేసిన కార్యక్రమాల్లో, నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సిఎండి డాక్టర్ ఎస్.కె.ఝా, తన ఉపన్యాసంలో, ఉద్యోగులందరూ తమ వ్యక్తిగత వృత్తి జీవితంలో అత్యంత సమగ్రతను పాటించాలని ఉద్బోధించారు. భారతదేశాన్ని సంపన్న దేశంగా మార్చే లక్ష్యంలో విజయం సాధించడానికి ఈ కార్యక్రమానికి హృదయపూర్వ కంగా సహకరించడానికి కట్టుబడి ఉన్న మిథాని ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL.SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR
O.S.No. 570 of 2024
Between:
1. SMT. Goli Antha, W/o. Late. Goli Sree Ramulu, 2. G. Divya, D/o. Late. Goli Sree Ramulu, 3. Goli Pavan Kalyan, S/o. Late. Goli Sree Ramulu,
AND
The Tahasildar, Balapur Revenue Mandal, R.R. district & another
... Defendants
To
All concerned (.. Defendant No.2)
NOTICE
That the above named plaintiffs flied the above suit for Declaration to declare them as legal heirs of deceased Late. GOLI SREE RAMULU, S/o.Goli Vasudev, who died intestate on 17.04.2021 due to ill-heath by leaving behind the plaintiffs as his Legal Heirs against you and another and the above suit is pending before the Hon'ble Court in respect of Suit Schedule Property i.e All that peace and parcel of House on Plot No. 380, admeasuring 150 Sq. Yards., and Plot No. 381 South part, admeasuring 30 Sq. yards. total admeasuring 180 Sq. Yards, or equivalent to 150.50 Sq. mtrs., in Survey Nos. 116/4, 115/1, 115/2, 116, 115/A, 116/AA, 116/2, 115/Part, 116/1 and 115, having plinth Area of 1150 sft., In Ground Floor and 1150 Sft., in first Floor, total plinth area of 2300 sft, with R.C.C. Roof, situated at ALMASGUDA Village, Balapur Mandal (previously Saroornagar Mandal) Ranga Reddy District, Telangana State, and bounded by; NORTH: PLOT NO. 381 NORTH PART, SOUTH : PLOT NO. 379, EAST : PLOT NO. 402 & 403, WEST :30' WIDE ROAD, and the above suit is posted on 11.12.2024 for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble Court on 11.12.2024 at 10.30 A.M. either in person or through an advocate, failing which the matter will be decided as per Law in your absence.
[By Order of the Court]
M/s. M. DEVENDER REDDY Advocate /Hyderabad, Cell: 9440036699

# కులగణనతోనే సామాజిక న్యాయం : కూన శ్రీనివాస్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : రాష్ట్రంలో బలహీన వర్గాల బలోపేతం కోసం సమగ్ర కుటుంబ సర్వేతో పాటు కుల గణనను చేపడుతున్న విషయం తెలిసిందేనని, కులగణనతోనే సామాజిక న్యాయం అని 125 డివిజన్ కంటెస్టడ్ కార్పోరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణనను అభినందిస్తూ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల మేధావులతో బోయిన్పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో నిర్వహించిన సదస్సుకు హాజరైన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి స్వాగతం పలికేందుకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి గాజులరామారం 125 డివిజన్ కంటెస్టడ్ కార్పోరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ నేతృఎత్వంలో బోయిన్ పల్లి లోని శ్రీలత గార్డెన్ కు చేరుకున్న రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలకడం జరిగింది. రాహుల్ గాంధీ అందరికీ అభివాదం చేస్తూ ముందుకు వెళ్లారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనను చేపడుతూ.. దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని, రాహుల్ గాంధీ ఆకాంక్షలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. పేద వర్గాలకు సామాజిక న్యాయం అందించే దిశగా పనిచేస్తుందని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ ఆగం పాండు, ఏనుగుల శ్రీనివాసరెడ్డి, ఎం.రాము గౌడ్, ఐఎన్టీయూసీ స్టేట్ ప్రెసిడెంట్ గుంజ శ్రీనివాస్, దాబా శీను, ఓరుగంటి కృఎష్ణ గౌడ్, రషీద్ బేగ్, మహమ్మద్ ఖాజా భాయ్, జాహింగిర్ బాయ్, సిహెచ్.బుచ్చిరెడ్డి, బాలప్ప, ఐలయ్య గౌడ్, బేకు శ్రీను, శ్రీకాంత్ రెడ్డి, రషీద్ భాయ్, పాల రవి, చాంద్ భాషా, సంతోష్, నర్సింగరావు, గంగారం, లాల్ మహమ్మద్, రమణా, పుల్లం రాజు, డాన్ శీను, నారాయణ బండారు, హరినాయక్, తోకల శ్రీనివాస్, చోటు, మక్బుల్ బాయ్, జాహింగిర్, జనార్దన్ పాల రవి, చక్రి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా ఈ కిడ్స్ స్పోర్ట్స్ డే

కాప్రా,మేజర్ న్యూస్..ఈసీఐఎల్ నారాయణ సిబిఎస్ఈ పాఠశాలలో మంగళవారం నారాయణ ప్రీమియర్ లీగ్ ఈ చాంప్స్ ఈ కిడ్స్ ఆటల పోటీలు ప్రిన్సిపాల్ మంజు బార్గవి,ఏజీఎం పురుషోత్తం రెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎస్టీ రిటైడ్ కమీషనర్ రవి కుమార్ హజరైనారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆటల పోటీలు విద్యార్థుల మనో వికాసానికి,శారీరక ఎదుగుదలకు ఎంతో గానో ఉపయోగపడతాయన్నారు. పోటీల అనంతరం విద్యార్థినీ,విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,సిబ్బంది పాల్గోన్నారు.



# మహిళపై ముగ్గురు యువకులు అత్యాచారం

## కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్న మధురానగర్ పోలీసులు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ఇంటిలో పని ఉందని తీసుకవచ్చిన మహిళపై ముగ్గురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డ ఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో చోటుచేకుంది. అందిన సమాచారం మేరకు గోరఖ్‌పూర్‌కు చెందిన చందు, చోటు, రఫీఖ్ అను ముగ్గురు యువకులు నగరానికి వలస వచ్చి రహ్మత్‌నగర్ డివిజన్ ఓంనగర్ బస్తీలో నెల క్రితం నుండి అద్దెకు ఉంటున్నారు. ఇంటి పేయింటింగ్ పనులు చేస్తున్న వీరు సోమవారం సాయంత్రం హైటెక్స్ నుండి బట్టలు శుభ్రం చేయు పని ఉందని 55 సంవత్సరాల మహిళను తమ రూంకు తీసుకవచ్చి ఆమె నోటిలో గుడ్డలు కుక్కి ముగ్గురు అత్యాచారానికి పాల్పడడంతో పాటు తీవ్రంగా కొట్టారు. స్థానికుల సహాయంతో అక్కడ నుండి తప్పించుకున్న మహిళ రాత్రి 11 గంటలకు మధురా నరగ్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ కేసు వివరాలను వెల్లడిస్తు ఘటన స్థలానికి పోలీసులు చేరుకునే లోపె ముగ్గరు పరారు కావడంతో 3 టీంలు ఏర్పాటు చేసి యువకుల గురించి గాలింపు చేపడుతున్నాము. కేసు నమోదు చేసి స్టేట్‌మెంట్ రికార్డ్ నిమిత్తం మహిళను భరోస సెంటర్‌కు తరలించడం జరిగింది. యువకుల రూమును క్షుణంగా తనిఖీ చేసి ఆధారాలు సేకరించాము. త్వరలో ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ చేపడతామని ఎస్‌హెచ్ఓ శ్రీనివాస్ తెలిపారు.

### సమగ్ర కుల గణన కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని జయప్రదం చేయాలి : మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ

కొంపల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం తెలంగాణలో నిర్వహించే సమగ్ర కుల గణన కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని జయప్రదం చేయాలని మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు గూడ వరమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం గాంధీ ఐడియాలజీలో జరుగు కులగ గణన సదస్సుకు రాహుల్ గాంధీ విచ్చేస్తున్న నేపథ్యంలో జగద్గిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కార్పొరేటర్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట నుంచి కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి నాయకత్వంలో జరగబోయే సామాజిక సమగ్ర కులగనగా అభివృఎద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు అందుతాయని, ఇందిరమ్మ రాజ్యం రానున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఐలయ్య గౌడ్, జనార్ధన్, జై మంగా,



తిరుపతమ్మ, బండి యాదగిరి, గూడ సాయి, ప్రవీణ్ గౌడ్ వందలాది మంది కార్యకర్తలు బోయిన్పల్లి గాంధీ ఐడియాలోజికి తరలి వెళ్లారు.

### రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో చేపట్టనున్న కులగణనపై మేధావులు, ప్రజలు, వివిధ సామాజిక వర్గాలతో సమావేశం కానున్నా రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలుకుతున్నారు. మంగళవారం బోయిన్ పల్లి లోని గాంధీ ఐడియాలజీ సెంటర్ శ్రీలత గార్డెన్ వద్ద కాంగ్రెస్ పార్టీ కులగణన కార్యక్రమంలో భాగంగా రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు స్వాగత కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ ముఖ్య నాయకులు, నియోజిక వర్గం సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీశ్రీశ్రీ అరుణ్ గురుస్వామి పుట్టినరోజు వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ అరుణ్ గురు స్వామి పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం నిజాంపేట్ డిప్యూటీ మేయర్ శెనిగల ధనరాజ్ యాదవ్, శ్రీశ్రీశ్రీ శ్రీనివాస అయ్యప్ప స్వామి దేవాలయ ఛైర్మెన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డిల గురుస్వామి శ్రీశ్రీశ్రీ అరుణ్ గురు స్వామిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ నా జీవితంలో ధర్మ మార్గాన్ని బోధిస్తూ నా వెంటే ఉంటూ నన్ను ముందుకు నడుపుతున్న అరుణ్ గురుస్వామి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ శ్రీనివాస నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నాగార్జున స్వామి (లాలు స్వామి), శ్రీ అభయాంజనేయ స్వామి వైస్ ఛైర్మెన్ కోలన్ రాజ్ మోహన్ రెడ్డి, నాయకులు కుమార్ రెడ్డి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, మాల ధారణ స్వాములు , తదితరులు పాల్గొన్నారు.

### వీసీ నిత్యానంద రావుకు సత్కారం



ముషీరాబాద్ /రవీంద్రభారతి మేజర్ న్యూస్ :ఆచార్య వెలుదండ నిత్యానంద రావు(వీసీ తెలుగు విశ్వవిద్యాలయం) ను కిన్నెర ఆర్ట్ దియేటర్స్ సంస్థ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లో ఘనంగా సత్కరించారు.డాక్టర్ కేవీ రమణా చారి ,డాక్టర్ టీ. కిషన్ రావు ,డాక్టర్ ఓలేటి పార్వతీశం ,ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి ,రంగాచార్య ,చేరాల నారాయణ అతిథులుగా హాజరయ్యారు.కిన్నెర రఘురాం ఈ వేడుకను సమన్వయము చేశారు.

# టీటీడీ బోర్డు మెంబర్‌గా బొంగునూరి మహేందర్ రెడ్డి నియామకం

## కృతజ్ఞతాభినందనలు తెలిపిన జనసేన మల్కాజిగిరి నేతలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: టీటీడీ బోర్డు మెంబర్ గా జనసేనపార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మల్కాజిగిరి కో ఆర్డినేటర్, జినుకుంట్ల.రమేష్ గౌడ్ తన అనుచరులతో తరలి వెళ్ళి మహేందర్ రెడ్డిని కలిసి పూల బోకే, శాలువాతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మల్కాజిగిరిలో జినుకుంట్ల. రమేష్ గౌడ్ మాట్లాడుతూ..జనసేన పార్టీకి చెందిన ముగ్గురికి టిటిడి బోర్డులో స్థానం లభించిందని చెప్పారు. ఇందులో తెలంగాణ రాష్ట్రం నుంచి బొంగునూరి మహేందర్ రెడ్డికి పదవి లభించిందని హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ నాయకులకు నామినేటెడ్ పదవులు దక్కడం శుభప్రదమన్నారు. ముఖ్యంగా కీలకమైన టీటీడీ బోర్డు లో జనసేన పార్టీకి చెందిన ముగ్గురికి స్థానం కల్పించిన శుభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 6 వ తేదిన తిరుపతిలో జరగనున్న ప్రమాణ స్వీకారం మహోత్సవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో బొంగునూరి మహేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిపారు. ముంద స్తుగా మల్కాజిగిరి నుంచి తామందరూ వెళ్ళి ఆయనని మర్యాద పూర్వకంగా కలిసి శుభాభినందనలు తెలియజేశామన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జనసేన పార్టీ నాయకులు ఎస్ ఆర్ వల్లి, కృష్ణాచారి,రంగ, మధు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# 13న విశ్వకర్మ లీడర్ అవార్డు అందుకోనున్న రామక్రిష్ణ



ముషీరాబాద్ /మేజర్ న్యూస్ :రామకృష్ణ మల్లికార్జున జర్నలిజం లో మాస్టర్స్ చేశారు.ప్రస్తుతం ఆయన ఆదూరి రియల్ ఎస్టేట్ కంపెనీ లో డైరెక్టర్ గా , సీనియర్ జర్నలిస్ట్ గా, పొలిటికల్ ఎనలిస్టుగా కూడా పనిచేస్తున్నారు.గతంలో 22 సంవత్సరాల సుదీర్ఘ కాలం ఐటీ రంగంలో పని చేశారు.రామకృష్ణ సామాజిక సేవలో ముందు వుంటారు, కార్పొరేట్ సోషల్ సర్వీస్ క్రింద ఎంతో మంది పేద విద్యార్థులకు సహాయం చేసారు, వారికీ సాంకేతిక విద్యలో శిక్షణ ఇచ్చారు. అలాగే నిరుద్యోగులకు స్కిల్ ట్రైనింగ్ ఇచ్చి వారికీ ఉపాధి అవకాశలు కల్పించారు. నిరుద్యోగ యువతి యువకులకు రియల్ ఎస్టేట్ లో శిక్షణ ఇచ్చి వారికీ ఆర్థిక స్వేచ్ఛ కల్పించారు.తెలంగాణ సంప్రదాయ పండుగలు, బతుకమ్మ బోనాలు దిగ్విజయంగా నిర్వహించారు.సీ ఎస్ ఆర్ఆక్టివిటీ లో భాగంగా ఎంతోమంది కళాకారులకు ఆర్థిక సహాయం, వారి కళలకు గుర్తింపు తీసుకొని వచ్చారు. రాజకీయ విశ్లేషకుడిగా ప్రజా సమస్యలు, పార్టీ, ప్రభుత్వ విధానాలు చేర్చించి, సూచనలు సలహాలు ఇచ్చారు.పేదలకు విద్య, ఆరోగ్యం,నిరుద్యోగులకు వృత్తి, వ్యాపారం పేదలకు ఉచిత ఆహారం అందించాలన్నదే అయన ధ్యేయ్యమని అయన తెలిపారు.విశ్వకర్మ లీడర్ అవార్డును ఈనెల 13 న విశ్వ కర్మ నాలెడ్జ్ సెంటర్ నుండి ఢిల్లీ లో తీసుకోబోవడం ఆనందంగా ఉందాన్నారు.

# నేడు మూసి బాధితులకు అండగా ఆమ్ ఆద్మీ పార్టీ సంతకాల సేకరణ

## - ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మూసి బాధితులకు అండగా ఆమ్ ఆద్మీ పార్టీ నేడు ( 6 న ) హైదరాబాద్, లిబర్టీ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తుందని హైద్రాబద్ప్, లిబర్టీ ఆప్ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ వెల్లడించారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, ప్రముఖ పాత్రికేయులు పాశం యాదగిరిలు ప్రారంభిస్తారని తెలిపారు. ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో మూసి పరీవాహక ప్రాంతంలో దశాబ్దాలుగా నివసిస్తున్న పేదలను బలవంతంగా ఖాళీ చేయించడాన్ని ఆప్ అడ్డుకుంటుందని అన్నారు, శాశ్వత పునరావాసం కల్పించాకే మూసి బాధితులను ఖాళీ చేయించాలన్నారు. దీనితోపాటు మూసి ప్రాజెక్టు చేపట్టేముందు అన్ని రాజకీయ పార్టీలతో జేఏసీ ఏర్పాటు చేసి, పర్యావరణ శాస్త్రవేత్తలు, మేధావుల సలహాలు, సూచనలతోపాటు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ప్రకటన చేయాలనీ అయన డిమాండ్ చేసారు. మూసి బాధితులకు న్యాయం జరిగేవరకు ఆమ్ ఆద్మీ పార్టీ దశలవారీగా




పోరాటాలు నిర్వహిస్తుందని అందులో భాగంగానే బుధవారం సంతకాల సేకరణ నిర్వహిస్తున్నామని, ప్రజలు పెద్దఎత్తున హాజరై సంతకాలు చేసి మూసి బాధితులకు అండగా నిలువాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ కోరారు. ఈ సమావేశంలో ప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఆప్ మహిళా విభాగం అధ్యక్షులు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునా గౌడ్, అధికార ప్రతినిధి ఖలీమ్ బాబా, దివ్యంగా కమిటీ చైర్మన్ దర్శనం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాజ్ జితేంద్ర నాథ్



ఆల్వాల్,మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం డివిజన్ జి. ఎమ్ ఆర్. కాలనీ లో పార్క్ ను 13, లక్షల నిధులతో అభివృద్ధి చేసేందుకు మంగళవారం కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ కాలనీ వాసుల సమక్షంలో లో శంకుస్థాపన చేశారు. ముందుగా పార్క్ లో కాలనీ వాసుల కోరిక మేరకు నీటివసతి కల్పించేందుకు బోరు వెల్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన కాలనీ వాసులనుద్దేశించి మాట్లాడుతూ కాలనీ లో ఉన్న సమస్యల పరిష్కారం తో పాటు పార్కును అన్నివసతులు కల్పించి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకువస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రమేష్, ఇతర సభ్యులు గురునాథ్, రమేష్ రావు, నరేందర్ రెడ్డి, బబ్లూ,రాంనాథ్, జనార్ధన్, రావత్, రమేష్ జాంగ్ర, పాండు, రంగా రెడ్డి, చంద్రకళ, నర్సమ్మ, స్థానిక డివిజన్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, ఆనంద్, ఉద్యన వన విభాగం అధికారి నవీన్ పాల్గొన్నారు.

# ప్రత్యేక చొరవతో నిధులు- కాలనీలలో మౌలిక సదుపాయాలు



కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్ :చంపపేట్ డివిజన్ పరిధిలో దుర్గ భవాని నగర్ కాలనీ మెయిన్ రోడ్ మరియు రోడ్ నెంబర్ 7 లో సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను జి.హెచ్.ఎం.సి అధికారులతో కలిసి పర్యవేక్షించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా వంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూచంపాపేట్ డివిజన్లో దశలవారిగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా వాల్ టు వాల్ సీసీ రోడ్ నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్ అధికారులను కోరారు.

కార్పొరేటర్ గారి ప్రత్యేక చొరవ తో చంపాపేట్ డివిజన్ దుర్గ భవాని నగర్ కాలనీకి నిధులు వస్తున్నందుకు కాలనీ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దుర్గ భవాని నగర్ కాలనీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నిశికాంత్ రెడ్డి, ట్రెజరర్ నాగేశ్వరరావు, రాజేందర్ గౌడ్, రత్నం చారి, శ్రీధర్ రెడ్డి, కుమార్, జి.హెచ్.ఎం.సి వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయుడు, సుమిత్ సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



ఎల్.బి.నగర్ నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పలువురు లబ్ధిదారులకు ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్

# హింద్ వేర్ ను సందర్శించిన గీతం విద్యార్థులు

## పర్యావరణ హిత తయారీ పద్ధతుల పరిశీలన స్వాగతించి.. వివరాలు తెలియజేసిన హింద్ వేర్ సీనియర్ మేనేజర్ సురేష్ కుమార్

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి:గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లోని ఏడవ సెమిస్టర్ విద్యార్థులు మంగళవారం ఇస్నాపూర్ లోని హింద్ వేర్ ఫ్యాక్టరీని సందర్శించి, వారి ట్రూఫ్లో ఉత్పత్తులతో సహా పర్యావరణ హిత తయారీ పద్ధతుల గురించి అవగాహన ఏర్పరచుకున్నారు. తమ పాఠ్యాంశాల లో భాగమైన వర్కింగ్ డ్రాయింగ్ లపై దృష్టి సారించడమే గాక, ఆర్కిటెక్చరల్ మెటీరియల్స్ ఆచరణాత్మక వినియోగ విధానాలను స్వయంగా గ్రహించారు. మరీ ముఖ్యంగా ఐజీబీసీ ప్లాటినం రేటింగ్ పొందిన పర్యావరణ హిత తయారీ పద్ధతుల గురించి తెలుసుకున్నారు. పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో సమకాలీన ఆర్కిటెక్చర్ లో అవసరమైన అంశాలు, స్థిర తయారీ పద్ధతులు, డిజైన్ ప్రక్రియలపై లోతైన అవగాహన ఏర్పరచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మట్టి, వ్యర్థాలు, వర్షం పైపులను, వాటి విభిన్న




విధులు, నిర్మాణ రూపకల్పనలో తీసుకుంటున్న మెళకువలను పరిశీలించారు. పీవీసీ. యూపీవీసీ, సీపీవీసీతో సహా వివిధ రకాల పైపుల క్లిష్టమైన తయారీ ప్రక్రియలను వీక్షించారు. నిర్మాణ పదార్థాలపై లోతైన అవగాహనను వారు పెంపొందించుకున్నారు. హింద్ వేర్ లిమిటెడ్ సినియర్ మేనేజర్ సురేష్ కుమార్ తన నైపుణ్యాన్ని, విస్తృత అవగాహనను విద్యార్థులతో పంచుకున్నారు. గీతం అధ్యాపకులు ముక్తీశ్వర్, జబ్బార్ అహ్మద్, స్నిగ్ధ రాయ్ తదితరులు విద్యార్థులకు పరిశ్రమ సందర్శన అనుభవాన్ని అందించారు. ఈ పారిశ్రామిక సందర్శన తమ విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక మైలు రాయిని, ఇది వాస్తుశిల్పంలో స్థిరమైన రూపకల్పన పద్ధతుల ప్రాముఖ్యతను బలపరుస్తుందని ముక్తీశ్వర్ అభిప్రాయపడ్డారు. హింద్ వేర్ యాజమాన్యానికి గీతం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.



కుల గణన పై సమీక్షా సమావేశానికి పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ హైదరాబాద్ వస్తున్న సందర్భంలో రాహుల్ కి స్వాగతం పలికేందుకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి ఆధ్వర్యంలో లైబ్రరీ సర్కిల్ బడా గణేష్ ఖైరతాబాద్ వద్ద నుండి ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.
జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్

## రూట్ మొబైల్, బిల్ ఈజీ భాగస్వామ్యంతో.....

# ఆర్‌సిఎస్ ద్వారా టిక్కెట్ కొనుగోలును....

## గూగుల్ వాలెట్ సేవలను సంయుక్తంగా ప్రారంభించిన ఎల్‌టి మెట్రో రైల్




మాదాపూర్,మేజర్ న్యూస్ : ప్రముఖ క్లౌడ్ కమ్యూనికేషన్ ప్లాట్ ఫామ్, రూట్ మొబైల్ లిమిటెడ్, బిల్‌ఈజీ భాగస్వామ్యంతో ఎల్‌టి మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ ప్రయాణికుల సౌకర్యాన్ని పెంపొందించడానికి, గూగుల్ యొక్క రిచ్ కమ్యూనికేషన్ సర్వీసెస్ () ఆధారిత ఆధునిక డిజిటల్ టిక్కెట్ సేవను ప్రారంభించింది. ఇది మెట్రో వినియోగదారులకు సౌకర్యవంతమైన పర్యావరణ అనుకూలమైన కాగితంలేని టిక్కెట్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ సేవను హైదరాబాదు మెట్రో రైల్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి, ఎల్‌టి హైదరాబాద్ మెట్రో రైల్ సీఓఓ సుధీర్ చిప్లుంకర్, ఎల్‌టి మెట్రో జేజీఎమ్బి భుదత్త మిశ్ర, రూట్ మొబైల్ లిమిటెడ్ మార్కెటింగ్ ఉపాధ్యక్షుడు సుమిత్ జవార్, బిల్ ఈజీ సీఈఓ ఆకాశ్ పాటిల్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఆర్సిఎస్ ఆధారిత సేవతో, ప్రయాణికులు ఇప్పుడు తమ మొబైల్ ఫోన్ల ద్వారా ప్రత్యక్షంగా తమ మెట్రో టిక్కెట్లు కొనుగోలు చేయవచ్చు, అందుకోవచ్చు ప్రదర్శించడం ద్వారా ఫిజికల్ టిక్కెట్ల అవసరాన్ని తొలగించడం టిక్కెట్ కౌంటర్ల వద్ద వేచి ఉండే సమయాన్ని తగ్గించవచ్చు. గూగుల్ వాలెట్తో సమన్వయం సురక్షితమైన నిల్వ సులభమైన యాక్సెస్ను నిర్ధారించడంతో, ఇది ప్రయాణికులకు ప్రయాణ సమయంలో సౌకర్యాన్ని పెంచడంతో పాటు హైదరాబాద్ మెట్రో యొక్క నిలకడిత లక్ష్యాలకు మద్దతు ఇస్తుందని తెలిపారు.కే.వి.బి. రెడ్డి, ఎం.డి సీఈఓ, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ మాట్లాడుతూ, ఆర్సీఎస్ గూగుల్ వాలెట్ యొక్క సమీకరణం భారతదేశంలో ప్రజా సేవలను డిజిటలైజ్ చేయడానికి కొత్త మలుపు తిప్పుతోందని తమ ప్రయాణికులకు ఈ సమీకృఎత సేవలను ప్రారంభించేందుకు ఎల్ అండ్ టీ ఎం ఆర్ హెచ్ ఎల్ భారతదేశంలో మొదటి మెట్రో సేవగా ఉండడానికి మేము గర్విస్తున్నాము. ఇది ఎంట్రో ప్రయాణికుల సౌకర్యాలపై మా నిబద్ధతను తెలియజేస్తుందని అన్నారు. ఈ నూతన ప్రారంభంపై రాజీవ్కుమార్ గుప్తా, మేనేజింగ్ డైరెక్టర్ గ్రూప్ సీఈఓ, రూట్ మొబైల్ వ్యాఖ్యానిస్తూ, రూట్ మొబైల్లో, మేము ప్రతి రోజూ అనుభవాలను సులభతరం చేసేందుకు మెరుగుపరచేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగించడంపై మమ్మల్ని కట్టుబడినట్లు భావిస్తున్నాము. ఎల్‌టి మెట్రో రైల్ హైదరాబాద్ బిల్‌ఈజీతో కలిసి ఆర్సిఎస్ ఆధారిత టిక్కెట్లను అందించడానికి మాతో భాగస్వామ్యం చేయడం భారతదేశంలో పట్టణ రవాణను మార్పు చెందించేందుకు ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. సురక్షిత, డిజిటల్ పరిష్కారాలను సమీకరించడం ద్వారా, ప్రయాణికులకు అధికారం ఇచ్చి, మేము టిక్కెట్ల అనుభవాన్ని ఆధునికీకరించడం మాత్రమే కాకుండా, ప్రజా రవాణలో సౌకర్యం కొత్త ప్రమాణాలను కూడా ఏర్పరుస్తున్నాము అని తెలిపారు.

## 'కాంగ్రెస్' హామీ ఇచ్చిన పెన్షన్‌లు వెంటనే అమలు చేయాలి : ఎన్.వినయ్

### 26న తలపెట్టిన ' పెన్షన్‌దారుల ఆవేదన సభ' ను విజయవంతం చేయండి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన విధంగా వృ ఎద్దులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ప్రకటించిన విధంగా 'పెన్షన్'లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ డిమాండ్ చేశారు. పెన్షన్లు పెంపు కోసం ఈ నెల 26వ తేదిన తలపెట్టిన ' పెన్షనదారుల ఆవేదన సభ' కు అధిక సంఖ్యలో వృఎద్దులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన జిహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో తె కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు రూ.6000,వృఎద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ. 4000/ పెన్షన్ తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇస్తామని ప్రకటించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా తమకు పెంచుతామన్న పెన్షన్ అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమకు పెన్షన్స్ ఇవ్వాలని ఆయన కోరారు. లేని పక్షంలో పెన్షన్ దారులు అందరం ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వినయ్ హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు వికలాంగులు, వృఎద్దులు, వితంతువులు,ఒంటరిమహిళలు పాల్గొన్నారు

# పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ నిర్బంధాలా ...?

- మాజీ సర్పంచ్ లు చేసిన అభివృఎద్ధి పనులకు వెంటనే డబ్బులు ఇవ్వాలి
- మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ ఎన్. జగధీష్ గౌడ్ డిమాండ్



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో తమ పదవీ కాలంలో ఎన్నో అభివృఎద్ధి కార్యక్రమాలు చేపట్టి, ప్రభుత్వం తమకు ఇవ్వాల్సిన బిల్లులను మంజూరు చేయాలని న్యాయమైన కోరికను అడుగుతున్న మాజీ సర్పంచులను , ప్రశ్నించిన బీఆర్ఎస్ ముఖ్య నేత హరీష్ రావును అక్రమంగా నిర్బందించడం హేయమైన చర్య అని మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ఎన్.జగధీష్ గౌడ్ అన్నారు. మాజీ సర్పంచ్ ల బిల్లుల విడుదల కోసం హరీష్ రావు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా జగధీష్ గౌడ్ ఆయనను కలిసి తన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...సర్పంచ్ లుగా ఎన్నికైన నాటి తమ గ్రామాలలో అనేక అభివృ ఎద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శ వంతమైన గ్రామ పంచాయ తీలుగా తీర్చిదిద్దిన ఘనత ఆ సర్పంచులదేన న్నారు. తమ గ్రామ అభివృఎద్ధికి తాము అప్పు చేసి, రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించా లని రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచులు ప్రభుత్వాన్ని కోరినందుకే వారిని, ఇందుకు మద్దతు పలికిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీమంత్రులను, నాయకులను అక్రమ అరెస్టులు, గృఎహనిర్బంధాలు చేయడం గర్హనీ యమన్నారు.పెండింగ్ బిల్లులు ఇవ్వాలని గత ఏడాది కాలంగా మాజీ సర్పంచ్ లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా ఫలితం లేక పోవడం వల్లనే గత్యంతరం లేని పరిస్థితుల్లో నే వారు రోడ్డెక్కారని, ఇది సిగ్గు చేటు అన్నా రు. ఇకనైనా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో మాజీ సర్పంచులు చేసిన అభివృఎద్ధి పనులకు చెల్లించాల్సిన డబ్బులను వెంటనే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో వారికి న్యాయం జరిగేంత వరకూ బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా రాజీలేని పోరాటం చేస్తుందని జగధీష్ గౌడ్ స్పష్టం చేశారు.

## అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అభివృఎద్ధి, ప్రజా సంక్షేమ మే ప్రధాన ధ్యేయం గా ఎల్లవేళలా కృఎషి చేస్తున్నా మని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కు త్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ కాలనీలలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం, కాలనీల అభివృఎద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## కుల గణన సర్వేతో సమాజంలో మార్పు

### కోలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుల గణన సర్వేతో సమాజంలో మార్పుతో పాటు అన్ని వర్గా ల ప్రజల న్యాయం జరుగుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్ కు తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న కుల గణన సన్నాహక సమీక్ష సమావేశానికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విచ్చేస్తున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బారి ఎత్తున్న ర్యాలీగా బోయిన్ పల్లికి కార్యకర్తలతో తరలి వెళ్లి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే బీసీ కుల గణనను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి, ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

### తెలంగాణ జన సమితి గ్రేటర్ మహిళా అధ్యక్షురాలిగా శివలక్ష్మికి నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్సీ ప్రొ.ఎం. కోదండరాం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలిగా పాతబస్తీలోని దూద్‌బౌలికి చెందిన శివలక్ష్మికి,తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు,ఏమ్మెల్సీ ప్రొ. ఎం. కోదండరాం ప్రత్యేకంగా ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం గ్రేటర్ మహిళా అధ్యక్షురాలు శివలక్ష్మి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను తు.చ. తప్పకుండ పాటించి, గ్రేటర్‌లో తెలంగాణ జన సమితి మహిళా విభాగాన్ని బలమైన శక్తిగా తీర్చిదిద్దుతానని ఆమె చెప్పారు. తనకు ఈ పదవిని కేటాయించడంలో ఎంతో సహకారం అందించిన టి.జె.ఎస్.అధ్యక్షులు,ఏమ్మెల్సీ ప్రొ. కోదండరాంగార్కి,గ్రేటర్ అధ్యక్షులు ఎం. నరసయ్యకు,ఉపాధ్యక్షులు ఎం. లక్ష్మణ్,గ్రేటర్ ప్రధాన కార్యదర్శి బట్టల రాంచందర్,కోశాధికారి బి. సురేష్,ఈ. గోవిందరాజ్,హనుమంత్ గౌడ్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె చెప్పారు.

# వృత్తులను కులంగా భావించి గణన చేయవద్దు



## విశ్వబ్రహ్మణ, విశ్వ కర్మ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : నేటి నుంచి చేపడుతున్న బీసీ కుల గణనలో కమ్మరం, వడ్రంగం, కంచరి, శిల్పం, స్వర్ణకారం, కంచరి, శిల్పం, స్వర్ణకార వృత్తులు చేస్తున్న తమ సంఘీయులను విడివిడి కులాలుగా పరిగణించకుండా పంచదాయ వృత్తులు చేస్తున్న విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలను ఒకే కులస్థులుగా పరిగణించి, బిసి కుల గణనలో ఎన్యుమరేట్ చేసే విధంగా తగు మార్గ దర్శకాలు విడుదల చేయాలని బీసీ ప్రత్యేక(డెడికేటెడ్) కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర్ రావుకు తెలంగాణ విశ్వబ్రహ్మణ, విశ్వ కర్మ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు లాలుకోట వెంకటాచారి, అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ లు విజ్ఞప్తి చేశారు. బిసి కుల గణనలో పాల్గొనే ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు తగిన మార్గదర్శకాలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కమ్మరం, వడ్రంగం, కంచరి, శిల్పం, స్వర్ణకార సాంప్రదాయ వృత్తులను చేస్తున్న వారందరు విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలేనని అన్నారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘీయులను గతంలో జరిగిన జనాభా గణనలో వృత్తులనే కులాలుగా భావించి ఎన్యుమరేషన్ జరిగిందన్నారు. దాని వలన తాము అన్ని రంగాలలో నిర్లక్ష్యం చేయబడి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి, కోశాధికారి రాఘఫణీంద్ర చారి, గ్రేటర్ అధ్యక్షులు నాగారం భాస్కర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డల అభిరుచుల మేరకు తల్లిదండ్రులు వారి అభివృద్ధికి ప్రోత్సాహాన్ని అందచేయాలి

## సామాజికవేత్త అంజనీ కుమారి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తమ బంగారు భవిష్యత్తును తీర్చుకొనడంలో నేటి యువత ఎదుగుదలలో ముఖ్య భూమికను పోషి స్తున్నది కేవలం వారి ఆలోచన విధానమే చదువు ఉద్యోగము సంపదలు ఆ తర్వాత యువత జీవన విధానముతో ముడిపడి ఉన్నాయి , తల్లిదండ్రులు ముఖ్యముగా మన స%శీ% స్మృతి సాంప్రదాయాల పట్ల సమాజం పట్ల తమ పిల్లలకు గురుతరమైన బాధ్యతను తమ వ్యక్తిత్వ వికాసానికి దృఢమైన సంకల్పాన్ని కలిగించాలి, అప్పుడే చదువుతోపాటు జీవన విధానంలో ఉత్తమ విలువల వైపు ఉదాత్త ఆశయాల వైపు బిడ్డలు అడుగులు వేస్తారు, తల్లిదండ్రులు పిల్లల అభిరుచులను గౌరవిస్తూ సమాజం పట్ల వారి బాధ్యతను గుర్తె రిగేలా చేయాలి అవసరమైనప్పుడు తల్లిదండ్రులుగా కాక ఒక మంచి స్నేహితులుగా వారితో మెలగాలి, వారి అభి ప్రాయాలు, అభిరుచులను తెలుసుకొని మసలుకోవాలి , కానీ కొన్ని సందర్భాలలో కుటుంబ అవసరాల రీత్యా లేదా ఉద్యోగరీత్యా పిల్లలకి తల్లిదండ్రులకు మధ్య గ్యాప్ ఏర్పడుతుంది తల్లిదండ్రుల నిరంతర పర్యవేక్షణ బిడ్డల %జీబర్% లేని కారణంగా యువత గాడి తప్పి, వ్యసనాలకు, ఒత్తిళ్లకు లోనై ఆత్మహత్యలకు గురి అవుతున్నారు, అలాంటి సందర్భాలలో బాధ్యత గల తల్లిదండ్రులు కేవలము ఒక తల్లిదండ్రులు గానే కాక ఒక టీచర్ గా ఒక ప్రీచర్ గా ఒక కోచర్ గా ఒక ఫ్రెండ్ గా ఒక ఫిలాసఫర్ గా ఒక గైడ్ గా వారి పట్ల వ్యవహరిస్తే, యువత సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులుగా ఎదగడానికి ఉన్నతమైన స్థితికి వెళ్లడానికి మనమే కారకులము కాగలము అని నమ్మే వారిలో మొదట వ్యక్తిని నేనే, అన్నారు ఇలా



మనం వాళ్ల అభిరుచులను ప్రోత్సహించడంతో పాటు అదే సమయంలో వారి బాధ్యతలను తెలియజేస్తూ మనము వారికి తోడుగా తోడ్పాటుగా వారితో కలిసి ప్రయాణము చేయగలిగిన రోజున ఒక్క భారతదేశ%శీ% లోని సమాజానికే కాదు ,ప్రపంచ దేశాలు సయితము మన వైపు చూడగలు గుతాయని అట్టి ఆదర్శమైన సాంప్రదాయాలతో దృఢమైన కుటుంబ జీవన విధానాలతో ప్రతిష్టమైన గురుతర బాధ్యత కలిగిన పౌరులుగా రూపొందింపబడతారని జాతి గర్వించే భావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడతారని భారతదేశ ఆర్ష సంస్కృతీ వైభవ విభవ ప్రాభవాలతో ఆలరార గలరని దేశానికి సారధు లుగా వారదులుగా మహారధులుగా ప్రాణ%శీ% గా ప్రణవ%శీ% గా మారగలరని ఇనుప కండలు ఉక్కు నరాలు వజ్ర సంకల్పం ఉన్నటువంటి యువతే భారతదేశానికి గొప్ప సంపదఅని యువతను మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి అంజనీ కుమారి గారు అన్నారు ఈ కార్యక్రమం సాంప్రదాయ కళలకు అత్యంత ప్రాధాన్యత ను నేటి యువతకు ఉన్నతోన్నత శిఖరాలకు ఎదగడానికి ఒక ప్లాట్ ఫామ్ ను కలుగజేసిన శిఖరం ఆర్ట్స్ థియేటర్ అధినేత కృష్ణ గారికి హృదయపూర్వక ధన్యవాదములు ఈ కార్యక్రమంలో భారతదేశ అభివృద్ధికి ప్రాణనాడులు జీవనాడు డు అయిన యువతను ఉన్నతోన్నత శిఖరాలను అధిరోహింపచేసిన ఆదివశి%శీ%పచేసిన అధిష్టింపజేసిన గురుదేవులకు పాద పూజను సమర్పింప జేయడం అత్యంత అభినందనీయం ఈ కార్యక్రమం నవంబరు మూడో తారీఖు ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం వరకు శ్రీ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో శిఖరం ఆర్ట్స్ థియేటర్ మరియు రఘు అరకపూడి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమము నందలి బాలోత్సవంలో అయోధ్య రామ బాలల పురస్కారాల వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహింపబడ్డాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీవీ ప్రొడ్యూసర్ షరీఫ్ మరియు యువ కళా వాహిని ప్రెసిడెంట్ లక్ష్మణరావు నాట్య గురువులు కళ్యాణి భాగ్య సాయి, అనిత, ఫణి దుర్గ మరియు %ణతీ%, విజయ్ కుమార్, లక్ష్మిశాంకరీ పాల్గొనగా వ్యాఖ్యాతగ మోహనకృష్ణ వ్యవహరించారు , ఈ వేడుకలను శిఖరం ఆర్ట్స్ థియేటర్ అధినేత శ్రీకృష్ణ ఎంతో ఘనంగా నిర్వహించినారు, చివరగా కూచిపూడి మరియు భరతనాట్యము లందు ప్రతిభ కనబరిచి ఆ నృత్య కళను అత్యద్భుతంగా ప్రదర్శించిన విద్యార్థులకు అయోధ్య రామ బాల పురస్కారాలు అందజేయడం జరిగినది

# కులగణనతో బ్రాహ్మణులకు తీవ్రమైన అన్యాయం



## ఆందోళన వ్యక్తం చేసిన పలు బ్రాహ్మణ సంఘాల నేతలు

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : కులగణన చేసే సందర్భంలో కులాలను విభజించి వివరాలు సేకరించే పద్ధతి సరికాదని, కులగణన వల్ల కొన్ని వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరిగే అవకాశం ఉందని పలు బ్రహ్మణ సంఘాల సంఘాల నాయకులు గిరి ప్రసాద్ శర్మ, చింతపల్లి మంగళపతి రావు, దర్శనం శర్మ, మురుకుంట్ల రాజేశ్వర శర్మ, ఉప్పల బాలసుబ్రహ్మణ్యంలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తొందర పడితే ఇరుకున పడుతుందని, అగ్రకులాల జాబితాలో ఉండి కడు పేదరికంతో మగ్గుతున్న బ్రాహ్మణ వైశ్య ఇతర కులాలకు అన్యాయం జరగడం కాకుండా కులాల మధ్య విబేధాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు బోర్పట్ల హనుమంతాచార్య, వివిఎస్ఆర్.మూర్తి, మల్లాది చంద్రమౌళి, పి.భీమ్ సేన్ మూర్తి, సత్యనారాయణ మూర్తిలతో కలసి వారు మాట్లాడుతూ దీనివల్ల కులాల మధ్య ఐక్యత లోపించి వేరు వేరు వర్గాలుగా ప్రభుత్వమే విభజించే విధానం సరికాదని, దీనిని సవరించాలన్నారు. బ్రాహ్మణ వైశ్య ఇతర అగ్రకులాలలోని శాఖల జోలికి వెళ్లకుండా కేవలం రాజ్యాంగంలో ఉన్నట్లుగా కులాలలను గణన చెయ్యాలన్నారు. రాజ్యాంగంలో ఎక్కడ ఉపకులాల ప్రస్తావన లేదు కనుక ప్రభుత్వం ఈ సర్వేను ఆపేసి ముందు ప్రజల అభిప్రాయాలు తీసుకుని తర్వాత కమిషన్ ను నియమిస్తే బాగుంటుందన్నారు. అలాగే కులగణన కంటే ముందు కులగణన చేసేందుకు ప్రజల అభిప్రాయ సికరణ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఒక కులానికి పెద్ద పీటవేయ్యడం సబబు కాదని, అలాగే గత ప్రభుత్వం కూడా దళిత బందు పెట్టి నేడు ఆ ప్రభుత్వమే లేకుండా పోయిందన్నారు ఇప్పుడు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం మరో కులానికి పెద్ద పీట వేసి ప్రజల్లో చులకన కావద్దని విజ్ఞప్తి చేశారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా క్రీడోత్సవాలు




హైదరాబాద్ మేజర్ న్యూస్ : దిల్సుక్ నగర్ నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ ఎం పి ఎల్ క్రీడోత్స వాలు ఘనంగా నిర్వ హించారు ఈ స్పోర్ట్స్ మీట్ కు ముఖ్య అతిథులుగా ట్రాఫిక్ సి ఐ , మల్లేష్ మరియు జి. ఎం.గోపాల్ రెడ్డి , ఎజి ఎం హేమాంబరి . ఆర్,ఐ రవిప్రసాద్ , ఆర్ డీ మహేశ్వరి, మీనా కో ఆర్డినేటర్ గాయత్రి, ఏ ఓ కిరణ్ లు జ్యోతిప్రజ్వలనతో క్రీడా ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టిపెడుతూనే క్రీడల ద్వార మానసిక దృఢత్వాన్ని పెంపొందించు కోవాలని తెలియజేసారు మరియు పాఠశాల ప్రిన్సిపల్ అనిలోకుమార్, వైస్ ప్రిన్సిపాల్ సౌమ్య విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడుతూ క్రీడలు మానిసిక ఉల్లాసానికి దోహదపడతాయని చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే రాబోయేరేజులలో విద్యార్థులు, విద్యలో చురుకుగా ఉంటారని తెలియజేసారు.ఈ క్రీడా ఉత్సవాన్ని మార్చ్ ఫాస్ట్ ప్రారంభించి పలు ఆటలలో చురుకుగా పాల్గొని, విజయం సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేసారు.

# పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర సలహాదారుగా బొద్దున బాపూజీ నియామకం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సలహాదారుగా మౌలాలి డివిజన్ పరిధిలోని గీతానగర్ కు చెందిన బొద్దున బాపూజీ (బాపన్న) నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట సంఘం (నెం.98/23) అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో బొద్దున బాపూజీని రాష్ట్ర సలహా దారుగా నియమిస్తూ ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. బొద్దున బాపూజీ గతంలో జీహెచ్ఎంసీ మౌలాలి డివిజన్ ఏరియా కమిటీ సభ్యుడు గాను, గీతనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా చురుకుగా పని చేసి, ప్రజలకు తన వంతు సేవలను అందచేసి మన్ననలు పొందారు. అందరికీ సుపరిచితుడైన ఆయన సేవలను పరిగణన లోకి తీసుకుని, ప్రజాసంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ ఆయనను తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సలహాదారుగా బాధ్యతలను అప్పగించారు.ఈ సందర్భంగా మంగళవారం బొద్దున బాపూజీ మాట్లాడుతూ..సంఘం అభివృద్ధికి తన శాయశక్తుల పని చేస్తానని చెప్పారు. తనకు కేటాయించిన ఈ పదవికి తగిన న్యాయం చేస్తానని స్పష్టం చేశారు. సంఘ కార్య వర్గానికి ఎప్పటికప్పుడు సమయానుకూలంగా సరియైన సలహాలు ఇచ్చి సంఘం అభ్యున్నతిలో అన్ని విధాలా పాలుపంచు కొంటానని తెలియజేశారు.తన సేవలను గుర్తించి కీలక బాధ్యతలను అప్ప గించినందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ కి, సహకరించిన గౌరవ అధ్యక్షులు బూర మల్లేషంకు కృతజ్ఞతలు తెలి పారు.వారు నాపై ఉంచిన నమ్మకానికి అన్ని విధాలా వారికి చేదోడు వాదోడుగా ఉంటానని, మనసా, వాచా, కర్మణా మాట ఇస్తున్నానని తెలిపారు. అదేవిధంగా తనతో పాటు నూతన కార్యవర్గంలో చోటు పొందిన కులసోదరులకు, బొద్దున బాపూజీ శు భాభినందనలు తెలిపారు.

## రాహుల్ కోసం భారీగా తరలిన హిమాయత్ నగర్ కాంగ్రెస్ శ్రేణులు ..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికేందుకు బేగంపేట విమా నాశ్ర యానికి కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ డివిజన్ నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. మంగళవారం కుల గణన పై బోయినపల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్లో జరిగే సదస్సుకు ముఖ్యఅతిథిగా రానున్న నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు వెళ్లారు. డివిజన్లో బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం విమానాశ్రయానికి వెళ్లారు. మహారాష్ట్ర ,జార?ండ్ ఎన్నికల్లో బిజీగా ఉన్నప్పటికీ తన దేశవ్యాప్త బీసీ కుల గణన హామీ మేరకు రాష్ట్రానికి రాహుల్ గాంధీ రావడం తన చిత్తశుద్ధికి నిదర్శనం అని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామన్ గౌడ్, ఇతర నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో మెరుగైన వైద్య సేవలు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడే పేదలు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహా యంతో మెరుగైన వైద్య సేవలను పొంద వచ్చునని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన నవ్య, జ్ఞానేశ్వర్ గౌడ్, పాండు గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. బాధితులు స్థానిక బీఆర్ ఎస్ నాయకులు ద్వారా ఎమ్మెల్యేను కలవగా, ఆయన వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేయించి,రిఫర్ చేశారు.వీరి దరఖా స్తులను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వీరికి మెరుగైన వైద్య చికిత్స అందచేయడానికి అవసర మైన ఆర్థిక సహా యాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందేలాచర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా నవ్యకు రూ.8,500, జ్ఞానేశ్వర్ గౌడ్ కు రూ. 13,500, పాండుకు రూ 60,000లు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. సంబంధిత చెక్ లను మంగళవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఓ వరమన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ తెల్లరేషన్ కార్డ్ ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. పేదలకు ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియ ర్ నేత బద్దం పరశురాంరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తులసీ సురేష్, కార్యదర్శి బాలకృష్ణగుప్తా, ఫరీద్, గుత్తి రాంచం దర్, సర్వేష్ యాదవ్, సాయిముదిరాజ్, రమేష్, ఉస్మాన్ తదితరు లు పాల్గొన్నారు.

# కమిషనర్‌ను కలిసిన టీయూడబ్ల్యూజే బృందం



కాప్రా,మేజర్ న్యూస్..రాష్ట్ర సమాచార,పౌరసంబంధాల శాఖ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్ హరిష్ ను మంగళవారం సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే)రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృాఎత్వంలో ప్రతినిధి బృాఎందం మార్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు జర్నలిస్టుల సమస్యలను కమిషనర్ దృాఎష్టికి తీసుకెళ్లగా ,మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి సలహాలతో సమస్యల పరిష్కరానికి తమ వంతు కృాఎషి చేస్తానని హరిష్ తెలిపారు. ఈ బృాఎందంలో ఉప ప్రధాన కార్యదర్శి కలకూరి రాములు,కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్,తెలంగాణ రాష్ట్ర చిన్న,మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు,నాయకులు మాతంగి దాస్ లు ఉన్నారు.

# మరణించిన గౌడ బిడ్డలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆదుకోవాలి

## ప్రగాఢ సానుభూతి తెలిపిన గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ, కార్తీక వన సమారాధన కార్యక్రమం కొరకు బ్యానర్లు కడుతున్న గౌడ బిడ్డలు సోమవారం తెల్లారుజామున ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. వీరి మరణం గౌడ జాతికి తీరని లోటు అవుతుందని, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో... పశ్చిమగోదావరి జిల్లా, ఉండ్రా



జవరం మండలం, తాడిపర్రు గ్రామంలో బొల్లా వీర్రాజు, పామర్తి నాగేంద్ర ,మారిశెట్టి మణికంఠ ,కాశగాని కృష్ణ ల కుటుంబాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరణించిన బాధిత కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించడంతోపాటు వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఆయన విజ్ఞప్తి చేశారు. వీరి మరణం వారి కుటుంబాలకే కాకుండా ,రెండు తెలుగు రాష్ట్రాల గౌడ కుటుంబాలకు తీరని లోటు అవుతుందని చెప్పారు. వారి కుటుంబాలకు రెండు రాష్ట్రాల్లోని గౌడ జాతి యావత్తు అండగా నిలుస్తుందని ప్రకటించారు.



కాప్రా,మేజర్ న్యూస్..ఇందిరా పార్క్ వద్ద మంగళవారం నిర్వహించిన ఆటో కార్మికుల మహా దర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు తో కలిసి ఉప్పల్ బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు పోరాటం చేస్తుందన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన కార్పోరేటర్ సతీష్ కుమార్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ 12వ డివిజన్‌లోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన ఎం లక్ష్మన్‌కు రు. 48 వేలు, ఎల్ శ్రీనివాస్‌కు రు. 27 వేలు సీఎం సహయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం కార్పోరేటర్ మునిగాల సతీష్ కుమార్ బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా కార్పోరేటర్ మునిగాల సతీష్ కుమార్ మాట్లాడుతూ...రోడ్ ప్రమాదంలో గాయడిన లక్ష్మన్ చికిత్స కోసం మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దృష్టికి తీసుకేళ్లి చికిత్స చేయించానని తెలిపారు. అనారోగ్యముతో బాధపడుతున్న అదే కాలనికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్ కూడా చికిత్స చేయించగా ఇద్దరికి వచ్చిన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందించానని చెప్పారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నానన్నారు. డివిజన్ అభివృద్ధే తన లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దున్నపోతుల యాదగిరి, యూత్ అధ్యక్షులు భానుకృష్ణ, ఉపాధ్యక్షులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ ఎదుట ధర్నా

## – విద్యార్థి మృతికి సిబ్బంది నిర్లక్ష్యమే కారణం అంటూ తల్లిదండ్రుల ఆందోళన




హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల గేటు మీద పడి సోమవారం సాయంత్రం ఒకటో తరగతికి చెందిన విద్యార్థి మృాఎతి చెందిన ఘటన తెలిసిందే. కాగా, తమ కుమారుడి మృాఎతికి పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యమే కారణం అంటూ తల్లిదండ్రులు మంగళవారం ఉదయం పాఠశాల ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపాయి. ఆందోళన విషయం తెలుసుకున్న డీఈవో అక్కడకు చేరుకుని తల్లిదండ్రులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున రూ.నాలుగు లక్షలు, డబుల్బెడ్రూం ఇల్లు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా స్థానిక రంగారెడ్డి ఇంచార్జ్ సమరంగారెడ్డి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్రెడ్డి బీజేపీ పార్టీ తరఫున రూ.లక్ష అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా, నియోజకవర్గంలో ఇంత పెద్ద ఘటన జరిగినా స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డి నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించారని, కనీసం కొడుకును కోల్పోయిన తల్లిదండ్రులను పరామర్శించేందుకు కూడా రాకపోవడం బాధాకరమని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు.

# అనాథ బాలలకు మంచి విద్యను అందించేందుకు దత్తత కార్యక్రమాలు

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ పిల్లలకు చైల్డ్ కేర్ సంస్థలు,తల్లిదండ్రులుగా మారి వారి బాగోగులు చూడడం ఎంతో అభినందనీయమని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఐ.సి.పి.ఎస్.,చైల్డ్ కేర్ సంస్థలకు లైసెన్స్ రెన్యూవల్ జారీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్ ఉన్న అనాథ పిల్లలకు విద్య,మంచి భవిష్యత్తును అందించేందుకు తగిన లక్ష్యంగా నిర్దేశించుకని ప్రతి శుక్రవార పిల్లల దత్తత కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. కొత్త భవనాలు,మరమ్మతులు,స్థలం, వెకెన్సీ నివేదికను పంపాలని, పిల్లలపట్ల అప్యాయత,ప్రేమను కనబర్చాలని,పిల్లల బాల్యం ఎంతో ఆనందంగా గడిచేలా వారి బాగోగులు చూడాలన్నారు. అనంతరం జిల్లాలోని 50 చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్‌లకు కొత్తగా లైసెన్స్‌లను కలెక్టర్ అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు మీరే తల్లిదండ్రులై వారి బాగోగులు చూస్తున్నందుకు ప్రత్యేకంగా ఆయన అభినందించారు. చైల్డ్‌కేర్ సంస్థలు,ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించకుండా ఏమైనా లోటుపాట్లు ఉంటే చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. సి.సి.ఐ.లు చట్టం ప్రకారం నడపాలనిపిల్లల బాల్యం ఆనందంగా,సాఫీగా ఉండేలా చూసి,హైదరాబాద్ జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలుపాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా అభివృద్ధి అధికారి అక్కేశ్వర్‌రావు,డి.సి.పి.ఒ.లు,చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నివాస స్థలం ఉండటం జీవించే హక్కులో భాగం

- దున్నేవాడికి భూమి నినాదం ద్వారానే హక్కులు వచ్చాయి
- జస్టిస్ చంద్రయ్య మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :భూదాన్ భూములను పేదలకు పంచాలని అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనే డిమాండ్ తో సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో సత్యనారాయణ రెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చేసిన జస్టిస్ చంద్రయ్య మాట్లాడుతూ.. అనేక పోరాటాల ద్వారా భారత రాజ్యాంగం లో పౌరులకు ఉండటానికి ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, తోపాటు స్వేచ్ఛ ,సమానత్వం, రక్షణ పొందే హక్కులు కల్పించబడ్డాయి. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న ఈ దేశంలో కోట్లాదిమంది ప్రజలకు కనీసం నివసించడానికి ఇల్లు లేకపోవడం అత్యంత విషాదకరమని ఇది పూర్తిగా ప్రభుత్వాల వైఫల్యమే అని అన్నారు. తెలంగాణలో భూస్వామ్యానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో దున్నేవాడికి భూమి అనే నినాదం అనేక చట్టాలకు రూపకల్పన చేసింది. ఆ చట్టాల ద్వారా ప్రజలు భూమిపై హక్కులు పొందారు. నేడు భూదాను భూములు అక్రమంగా అన్యాక్రాంతం కాబడ్డాయి ప్రభుత్వ అధికారుల కనుసన్నలతో కబ్జాదారులు తప్పుడు పత్రాల ద్వారా భూములను తమ వశం చేసుకున్నారు .వాటిపైన సమగ్రమైన విచారణ జరిపి అర్హులైన పేదలందరికీ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది. ప్రభుత్వాలు ఇవ్వని పక్షంలో వామపక్ష పార్టీలు ప్రజా పోరాటాలకు రూపకల్పన చేసి పేదవాళ్ల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు.

సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ మాట్లాడుతూ .. పేద ప్రజలకు నివసించడానికి ఇల్లు వ్యవసాయం చేసుకోవడానికి భూములు ఇవ్వాలని ఉద్దేశంతో సర్వసేవాసంఘం ఏర్పాటు అయ్యింది. కానీ దానికి భిన్నంగా ఇవాళ పాలకులు ఆ లక్ష్యాలకు తూట్లు పొడుస్తూ రెవెన్యూ అధికారులతోనే కుమ్మక్కు అయ్యి పేదలకు దక్కాల్సిన భూములను డబ్బులు ఉన్న వారికి కట్టబెట్టారు.. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు నమ్మకంతో ఉన్నారు. గతంలో మాకు భూమి జాగాలు ఇచ్చారు కాబట్టి ఇప్పుడు కూడా ఇస్తారనే ఆశతో ఎదురుచూస్తున్న పరిస్థితుల్లో అన్యాక్రాంతమైన భూదాన్ మరియు ప్రభుత్వ భూములను పేదలకు పంచడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. కనీసం 60 గజాలలో అర్హులైన పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలి. లేనిచో మేధావులు ఉద్యమకారులు రాజకీయ పార్టీలతో కమిటీ ఏర్పాటు చేసి ఉమ్మడి కార్యాచరణ ద్వారా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. రిటైర్డ్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఆవులప్ప మాట్లాడుతూ... ఆచార్య వినోబాభావే తో కలిసి ఉద్యమంలో పాల్గొనడం చాలా సంతోషాన్నిచ్చింది. భూ పోరాటాన్ని జాతీయ ఎజెండగా మల్చిన కమ్యూనిస్టు పార్టీ. ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ..

కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన కొనసాగుతున్న భూ పోరాటాన్ని నిర్వీర్యం చేయడానికి భూదాన్ ఉద్యమం వచ్చింది. ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణలో భూదాన్ ఉద్యమం ద్వారా వచ్చిన భూములు మరియు భూస్వామ్య వ్యతిరేక పోరాటాల ద్వారా ప్రజలు సాధించుకున్న భూముల పై మరియు నేడు మనం చేయాల్సిన కర్తవ్యాలపై అనేకమంది వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు . సర్వ సేవా సంఘం జాతీయ కోఆర్డినేటర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి, శ్రామిక మహిళాఫోరం రాష్ట్ర కన్వీనర్ ప్రేమ్ పావని, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చందు నాయక్ , డాక్టర్ చంద్రకాంత్ తెలంగాణ జన సమితి నాయకులు ధారాసత్యం మాట్లాడారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్ ,కాంపల్లి శ్రీనివాస్, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి శేఖర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు చెట్టుకింది శ్రీనివాస్, కొమురెల్లి బాబు, సక్రిబాయి ,మహమూద్, దశరథ్, గ్యార నరేష్ చైతన్య, ఇమ్రాన్, కళ్యాణ్ అనిల్, గణేష్, కాశయ్య,కానుగుల శ్రీనివాస్,నర్సింగ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజుల 'ఛత్ పూజ' పండుగను ఘనంగా నిర్వహిస్తాం

**జన్ సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి రాజీవ్ రంజన్ చౌబే**




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : భక్తుల అన్ని కోర్కెలు నెరవేర్చే ఉత్తర, మధ్య భారత దేశంలోని ప్రధాన పండుగ అయిన 'ఛత్ పూజ' సూర్య భగవానుడికి చేసే ఆరాధన పూజను నగరంలో తెలంగాణ ప్రభుత్వం సహాయంతో అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహించనున్నట్లు జన్ సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి రాజీవ్ రంజన్ చౌబే తెలిపారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోశాధికారి బినీత్ సింగ్ తో కలసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ డీజీ వికె.సింగ్(ఐపీఎస్) మార్గదర్శకత్వంలో నడుస్తున్న జన్ సేవా సంఘ్ తెలంగాణ సాంస్కృతిక అభివృద్ధికి గొప్ప సహాయకారిగా ఉందన్నారు. ఛత్ పండుగ కార్యక్రమాలలో భాగంగా ఈనెల 7న సాయంత్రం, 8న ఉదయం సూర్య భగవానుడికి నదీ, సరస్సులు, నీటి వనరుల ఒడ్డున ప్రార్ధనలు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రెస్, వ్యాపారవేత్తలు, ప్రముఖ నిపుణులను ఛత్ ఘాట్ల వద్ద ప్రార్ధనలు చేసేందుకు ఆహ్వానించామని తెలిపారు. ఈ 4 రోజుల పండుగ మొదటి రోజు 5న నహై-బాయ్(స్నానం చేయడం, తినడం) రెండవ రోజు 6న ఖర్నా(ఉపవాసం, చిన్న సారి ఆహారం) మూడవ రోజు 7న సంధ్యా అర్ఘ్య(సాయంత్రం ప్రార్ధనలు), 4వ రోజు 8న ఉషా అర్ఘ్య(ఉదయం ప్రార్ధనల సమర్పణ) ఉంటుందని అన్నారు. పండుగ ఏర్పాట్లకు సహకరించిన తెలంగాణ ప్రభుత్వానికి, చీఫ్ సెక్రటరికి, డిజిపికి, పోలీస్ కమీషనర్లకు, జిహెచ్ఎంసి, హెచ్ఎమ్ డిఏ కమిషనర్, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, వేలాది మంది సంఘ్ వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ్ ఉపాధ్యక్షులు గోవింద్ తివారి, శ్రీకరణ్ శాస్త్రి, ఎల్ఎం.చౌదరి, జోనల్ ప్రెసిడెంట్ రాధే శ్యామ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అతి పెద్ద పండుగా "రైతు రుణమాఫీ"

- గత ప్రభుత్వాలన్నీ ఊకదంపుడు ప్రకటనలకే పరిమితం
- ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ సహసోపేతమైన నిర్ణయం
- రైతుబంధు లక్ష్యాన్ని అధిగమించలేని గత ప్రభుత్వం
- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : అందరూ రైతే రాజు అని, రైతు దేశానికి వెన్నుముక అని, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి వెళుతున్నారు తప్ప కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రమే రైతు రుణమాఫీ పథకాన్ని పెద్ద పండుగగా చేసిందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రైతు జీవితాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన వారు ఎవరూ లేకపోవడం దురదృష్టమని స్వల్ప కాలంలోనే రైతుల ముఖాలలో వెలుగులు నింపడానికి తెలంగాణ రైతాంగానికి రేవంత్ రెడ్డి మాత్రమే ఒక భరోసాగా నిలిచారని శ్రీనివాసరావు కితాబునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రజలదే అధికారమని ప్రజల్ని అధికారాన్ని అనుసంధానము చేసే సాధనమే ప్రభుత్వమని అందుకే ప్రజలచేత ప్రజల కొరకు ఎన్నుకోబడి ప్రజా ప్రభుత్వాలు రైతాంగం పై దృష్టి పెట్టవలసిన సందర్భాన్ని గుర్తు చేసుకునే సమయం ఇది అని దేశంలో మరెక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అందజేస్తున్న సందర్భంగా దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది అని అన్నారు.గతంలో కొన్ని ప్రభుత్వాలు ప్రధానులు ముఖ్యమంత్రులు రుణమాఫీ పై ప్రకటన చేసి అమలు చేశారు కానీ రెండు లక్షల రుణమాఫీ అనే అంశం దేశంలోనే అత్యంత సాహసోపేత నిర్ణయం అని అన్నారు. స్వాతంత్ర్య అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలే వ్యవసాయ రంగానికి ఊతమిస్తూ వస్తున్నాయని ఆ తరువాత కేంద్రంలో పదేళ్లు కొలువు దీరిన బిజెపి సర్కార్ కానీ వివిధ బిజెపి పాలిత రాష్ట్రాలు కాని రైతు సంక్షేమాన్ని బొత్తిగా మరిచిపోయి రైతు వ్యతిరేక చట్టాలతో వాటి భావజాలాన్ని చాటుతున్న వైనాన్ని గమనిస్తున్నామని అన్నారు.

దేశానికి వెన్నుముక రైతు....

దేశానికి వెన్నుముక వంటి రైతుకు వెన్నుదన్నుగా ఉండాలన్న సంకల్పంతో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సాగునీటి రంగాన్ని వృద్ధి చేయాలని ప్రాజెక్టులు నిర్మించి వాటిని

"ఆధునిక దేవాలయాలుగా" అభివర్ణించారని ఆ తరువాత లాల్ బహుదూర్ శాస్త్రి 1965 లో ఉరవ ప్రయాగరాజ్ బహిరంగ సభలో" జై జవాన్ జై కిసాన్" అనే నినాదంతో రైతాంగానికి వ్యవసాయ రంగానికి తగు ప్రాధాన్యత ఇచ్చారని అనంతరం కాంగ్రెస్ ప్రధానులు ఒక్కొక్కరుగా ఒక్కొక్క పద్ధతిలో రైతులకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. కానీ 2008లో ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలో జరిగిన రుణమాఫీ దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది అని గుర్తు చేశారు. యూపీ, పంజాబ్,మహారాష్ట్ర, తెలంగాణ,తో పాటు నాలుగు రాష్ట్రాలలో రుణమాఫీ జరిగిన ఇంత పెద్ద మొత్తంలో ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీని ఎవరు చేయలేక పోయారని అన్నారు. దేశంలో ప్రధాని మన్మోహన్ హయాంలో ఏకంగా 71 వేల కోట్లతో లక్ష వరకు రుణమాఫీ చేసి రికార్డులు బద్దలు కొడితే మళ్లీ అదే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు లక్షల వరకు రుణమాఫీకి శ్రీకారం చుట్టి మరోసారి చరిత్రను తిరగరాసారని అన్నారు .రుణమాఫీకి రేవంత్ రెడ్డి 31 కోట్లు ఖర్చు చేశారు. మానవీయ కోణంలో ఆలోచిస్తే ఆ ఖర్చు మరో రెండు వేల కోట్లకు పెరిగిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ కోసం ఖర్చు చేస్తుందని అంతేకాక రైతు భరోసా కోసం 8 నుంచి 10 వేల కోట్లు పంట బీమా రైతు బీమాకు ఐదు నుంచి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని ఇదే కాక పంట రుణాలు ఇతరత్రా రుణాల రాయితీ కొరకు వేల కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు. అంటే ఒక తెలంగాణ రాష్ట్రం రైతు కోసం వెచ్చిస్తున్న ఖర్చు దాదాపు 60 వేల కోట్ల పైచిలుకు దాటుతుందని అందుకే అన్నం పెట్టే రైతులు అప్పుల ఊబి నుంచి ఆశల సాగు క్షేత్రం వైపు నడిపించే బృహత్తర సాహసమే రైతు రుణమాఫీ పథకం అని రేవంత్ రెడ్డి చెపుతుంటారని, శ్రీనివాసరావు అన్నారు.

గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో పల్లెల్లో ఇంకా పేదరికమే....

తెలంగాణలో చెట్టు, చేమ, అడివిని, పూర్తిగా నిర్లక్ష్యం చేశారని దీనితో పాటు పల్లెల్లో పేదరికం ఇంకా విలయ తాండవం చేస్తుందని రైతుల ఆత్మహత్యలు నేతన్నల ఆకలి చావులు సాగు తాగునీటి రంగాన్ని పూర్తిగా ఈ 10 సంవత్సరాలలో దెబ్బతీశారని కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏలుబడిలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేరన్నది శాఖల వారీగా జరుగుతున్న సమీక్షలు అందులో అవినీతి అక్రమాలను బట్టి తెలుస్తోందని అన్నారు. అందుకే తెలంగాణ లో కుటుంబ పాలన పోవాలి ప్రజాపాలన రావాలన్న సంకల్పంతో రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ తొలత వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్ 2022 మే 6వ తేదీన రాహుల్ గాంధీ సమక్షంలో ప్రకటించింది అని అధికారంలోకి వచ్చినా కేవలం ఏడున్నర నెలలోనే ఆర్థిక అంశాలు సవరించక పోయినా ఆర్థిక వేత్తలు సాధ్యా సాధ్యాలపై హెచ్చరించిన సీఎం రేవంత్ రెడ్డి ఏమాత్రం వెనుకకు తగ్గకుండా ఆగస్టు 15వ తేదీలోగా రుణమాఫీ పై స్పష్టమైన ప్రకటన చేసి అమలు చేసి చూపించారని అన్నారు. గత జూలై 18న ఒక లక్ష రుణం ఉన్న రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేయడం రైతుల కళ్ళల్లో ఆనందాన్ని ముఖ్యమంత్రి గమనించారని అన్నారు. ఓ ఆదివాసి బిడ్డగా మంత్రివర్గంలో ఉన్నందుకే గర్వపడుతున్నానని ఆదివాసి బిడ్డ సీతక్క అనడం హర్షించదగ్గ విషయంఅని మంత్రివర్గంలో ఒక టీం వర్క్ నడుస్తుందని ఇది హర్షించదగ్గ విషయమని అన్నారు.

రైతుబంధు లక్ష్యాన్ని చేరుకొని గత ప్రభుత్వం...

గత ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి రైతుబంధు లాంటి పథకం తీసుకువచ్చిన దాని లక్ష్యాన్ని మాత్రం చేరుకోలేకపోయారని లక్ష రుణమాఫీని విజయ వంతంగా అమలు చేయలేకపోయారని పంటకు బీమా అందించలేక పోయారని అందుకే పదేళ్ల కేసీఆర్ పాలన వైఫల్యాలను సమీక్షిస్తూనే కొత్త వ్యవసాయ విధానాలు తెలంగాణలో రూపుదిద్దుకోబోతున్నాయని అంతేకాకుండా పాలసీలు నాలుగు గోడల మధ్య కాకుండా ప్రజల మధ్య తయారు చేయాలి అనే ఉద్దేశంతో రైతు భరోసా పథకం విధివిధానాలపై రైతులతోనే చర్చించారని స్వల్ప కాలంలోనే రైతుల ముఖాలలో వెలుగులు నింపడానికి తెలంగాణ రైతాంగానికి రేవంత్ రెడ్డి మాత్రమే ఒక భరోసా అని చెప్పక తప్పదని అన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకం దేశంలోనే ఈ దశాబ్దపు అతి పెద్ద పండుగ అని పథకం అమలు తీరుతెన్ను లను మంత్రివర్గం, ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేయడం రైతుల కళ్ళల్లో ఆనందం చూసేందుకే అని వక్కలంక శ్రీనివాస్ రావు అన్నారు.

# కష్టపడి పని చేస్తే లాభాల బాటలో సాగుతాం : రీజినల్ మేనేజర్ వరప్రసాద్




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆర్టీసీ సంస్థలో కష్టపడి పనిచేస్తే వాటి ద్వారా వచ్చే ఫలితాలు ఆనందాన్ని ఇస్తాయి అని హైదరాబాద్ రీజినల్ మేనేజర్ వరప్రసాద్ అన్నారు. మంగళవారం హయత్నగర్ 1 డిపోలో డిపో మేనేజర్ విజయ్ అధ్యక్షుతన జరిగిన ప్రగతి చక్ర అవార్డ్స్ ప్రాడోనోత్సవానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థలో ఎండి ప్రవేశపెడుతున్న ఎన్నో కొత్త పథకాలను ప్రయాణికులకు చేరవేయుటలో సిబ్బంది ఎంతో కష్ట పడ్తున్నారని తెలిపారు. ఇదే వరవడి రాబోయే రోజులలో కొనసాగించాలని కోరారు. భాగస్వాముల క్షేమం కొరకు ప్రతి ఒక్క డిపోలో హెల్త్ క్యాంపు లు నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతేగాక సంస్థ లో ఉన్న అన్ని రీజియన్ లో కెల్లా మొదటి స్థానం మన హైదరాబాద్ రీజియన్ అన్ని కేటగిరి లలో ముందు ఉంది అని అందులో హయత్నగర్ 1 డిపో మొదటి స్థానం ఉంది అని సంతోషం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుచరిత, హయత్నగర్ 2 డిపో మేనేజర్ శ్రీనివాస్ రావ్, సహాయ మేనేజర్ లు విజయకుమారి, శ్రీనివాస్, సత్తయ్య తో పాటు ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నిక అయినా 34 మందికి అవార్డ్స్ అందజేశారు.

# స్కూల్ ఎదుట ధర్నా

- విద్యార్థి మృతికి సిబ్బంది నిర్లక్ష్యమే కారణం అంటూ తల్లిదండ్రుల ఆందోళన




హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల గేటు మీద పడి సోమవారం సాయంత్రం ఒకటో తరగతికి చెందిన విద్యార్థి మృతి చెందిన ఘటన తెలిసిందే. కాగా, తమ కుమారుడి మృతికి పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యమే కారణం అంటూ తల్లిదండ్రులు మంగళవారం ఉదయం పాఠశాల ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపాయి. ఆందోళన విషయం తెలుసుకున్న డీఈవో శశిధర్ అక్కడకు చేరుకుని కలెక్టర్ తో మాట్లాడి తల్లిదండ్రులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున రూ.5 లక్షలు, డబుల్‌బెడ్‌రూం ఇల్లు, కుటుంబంలో ఒకరికి స్కూల్లో ఉద్యోగం కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సోమ రంగారెడ్డి, స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి బీజేపీ పార్టీ తరఫున రూ.లక్ష అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా, నియోజకవర్గంలో ఇంత పెద్ద ఘటన జరిగినా స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించారని, కనీసం కొడుకును కోల్పోయిన తల్లిదండ్రులను పరామర్శించేందుకు కూడా రాకపోవడం బాధాకరమని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ధర్నాలో విద్యార్థి సంఘాలు, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విప్రో స్కాలర్‌షిప్‌కు ఎంపికైన హయత్ నగర్ డిగ్రీ కళాశాల విద్యార్థి



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని అక్షయ విప్రో సంస్థకు చెందిన సంతూర్ స్కాలర్షిప్ ఎంపిక అయ్యింది. బీకాం మొదటి సంవత్సరం విద్యార్థిని ఆత్మకూరి అక్షయ కు విప్రో సంస్థకు చెందిన విప్రో కన్స్యూమర్ కేర్ విభాగం వారు గర్ల్స్ స్కాలర్షిప్-2024-25, సంతూర్ స్కాలర్షిప్ ప్రోగ్రాం 2024 25 పథకం కింద డిగ్రీ మూడు సంవత్సరాలకు గాను ప్రతి సంవత్సరం రూ.24 వేలు సంతూర్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు విప్రో సంతూర్ సంస్థ వారు ప్రకటించారు. ఈ సంతూర్ స్కాలర్షిప్ అవార్డును రాష్ట్రంలోని వెనకబడిన ప్రాంతాలకు చెందిన బాలిక విద్యార్థులకు ఇవ్వనున్నారు. డిగ్రీ తర్వాత పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్స్ కు మరో రెండు సంవత్సరాలకు కూడా ఈ స్కాలర్షిప్ వస్తుందని సంస్థ వారు తెలిపారు. ఈ సంతూర్ స్కాలర్షిప్ కు ఎంపికైన సందర్భంగా కుమారి ఆత్మకూర్ అక్షయను ప్రిన్సిపల్.ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నరసింహ, వాణిజ్య శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ పి రమాదేవి, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ శారదా దేవి, శ్రీ. బాల నాయక్, కళాశాల గ్రంథ పాలకులు డాక్టర్ దుర్గాప్రసాద్, అధ్యాపకులు అక్షయను అభినందించారు.

# ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఘన స్వాగతం





హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా నిర్వహిస్తున్న కుల గణన సంప్రదింపుల సదస్సులో పాల్గొనేందుకు విచ్చేస్తున్న ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికేందుకు ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ మెట్రో స్టేషన్ నుండి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం నాయకులు రామ్ మోహన్ గౌడ్ , జెక్కిడి ప్రభాకర్ రెడ్డి, జోగి రాములు, చిరంజీవిదేవి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మంజుల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కాలనీ ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి





హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని ఎల్లారెడ్డి కాలనీ, పవనగిరి కాలనీ ఫేస్- 2, ఎల్లారెడ్డి కాలనీ ఫేస్ 2లో జరుగుతున్న సి.సి రోడ్ పనులను మంగళవారం కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. కాంట్రాక్టర్ లు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి సి.సి రోడ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, శ్రీనివాస్, కోలన్ రాజేందర్, మాధవ్ రెడ్డి, యాసిన్, ప్రశాంత్ రెడ్డి, నర్సింహా రెడ్డి, గంట్ల.ఎల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక చుట్టూ మొక్కలు నాటాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ బంజారా కాలనీ సమీపంలో ఉన్నటువంటి హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనుల్లో భాగంగా మంగళవారం స్థానిక డివిజన్ కార్పోరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హార్టికల్చర్ అధికారులతో కలసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్మశాన వాటిక చుట్టూ మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడేలా చెట్లతో పాటు స్మశాన వాటికలో కూడా గ్రీనరీ ఏర్పాటు చెయ్యాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ, సర్కిల్ ఇంచార్జ్ మేధా, సిబ్బంది అర్జున్, బీజేపీ నాయకులు గంగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాల-మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించిన మాల సమ్మేళనం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఈనెల 9వ తేదిన ఇబ్రహీంపట్నంలో నిర్వహించే మాల-మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం నియోజకవర్గంలోని శ్రాస్త గార్డెన్‌లో ప్రత్యేకంగా సమ్మేళనంకు సంబంధించిన పోస్టర్‌ను స్థానికంగానున్న అంబేద్కర్ విగ్రహంవద్ద సమ్మేళనం కన్వీనర్ శ్రీలకుమల్ల మరయ్య,సలహాదారులు తోడే బాలచందర్,సామర్తి మల్లేష్‌కుమార్,హనుండ్ల కృష్ణ, ఈగల రాములు, రంగారెడ్డి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బండి మహేష్,అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు బండి నర్సింగ్‌రావు,3వ వార్డు కౌన్సిలర్ శ్రీభర్తాకి జగననూలక అంగద్,యాంజాల లక్ష్మయ్య, భర్తాకి పోచననమాల, ఏంజాల్ మున్సిపాలిటి సభ్యులు కాలూరి రవి శేఖర్,ఓనమాల చక్రపాణి,ఉపాధ్యాయ సంఘం టి.ఎస్.యు.టి.ఎఫ్. సభ్యులు లకుమల్ల కిరణ్‌కుమార్, కొరివి రవి, యాచారం మండల ఇన్‌ఛార్జీ కశమల్ల యాదయ్య, ఇబ్రహీంపట్నం వాస్తవ్యులు భర్తాకి రాజు, బత్తుల భార్గవ్,నాగన్‌పల్లి నివాసి లకుమల్ల మనోజ్‌కుమార్‌తోపాటు పలువురు సభ్యులు పాల్గొని సమ్మేళనం పోస్టర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు.

# రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగర పరిధిలో బోయిన్ పల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్ లో నిర్వహించనున్న కుల గణన సంప్రదింపుల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొంటున్న ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని చిన్న తోకట వద్ద కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ , కూకట్ పల్లి ముఖ్యనాయకులతో కలసి ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకోసమే ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం–గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి. బాలాజీ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్జీ,మేజర్‌న్యూస్ః ద్విచక్రవాహనాలను డ్రైవింగ్ చేసే వ్యక్తులు తప్పని సరిగ్గా హెల్మేట్ ధరించాలని,రాంగ్ సైడ్,సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేవారిమీద,ఫుట్‌పాత్ లను ఆక్రమించుకున్నవారిమీద కొరఢా ఝుళిపించడమేగాక,వారిమీద కేసులు నమోదు చేసి,వాహనాదారులకు తగిన అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగిందని గోషామహల్ ట్రాఫిక పోలీస్ ఇన్‌స్పెక్టర్ డి. బాలాజీ తెలిపారు. మంగళవారం గోషామహల్ ట్రాఫిక్ పరిధిలోని అన్ని జంక్షన్లవద్ద స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ డ్రైవ్‌లో రాంగ్ సైడ్,హెల్మేట్ ధారణ,సెల్‌ఫోన్ డ్రైవింగ్‌లకు పాల్పడుతున్న వారికి ప్రత్యేకంగా తగిన అవగాహన కల్పించి, ట్రాఫిక్ రూల్స్‌ను వివరించడం జరుగుతుందన్నారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంవల్ల ప్రాణాలు కోల్పోవల్సి వస్తోందని,దీనివల్ల ఆ కుటుంబం రోడ్డుపాలు అవుతుందని,రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఈ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ డి. బాలాజీ తెలిపారు. రోప్ ఫుట్‌పాత్ ఆక్రమణలనుకూడ ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ.లు రామారావు,భానుప్రకాష్, చెన్నయ్యతోపాటు ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## బంజారాహిల్స్‌లో డి సన్స్ పటోలా ఆర్ట్ వస్త్ర ప్రదర్శనను ప్రారంభించిన సామాజికవేత్త సుషిల బొకడియా

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : బంజారా హిల్స్‌లోని రోడ్ నెంబర్ 1లో గల లేబుల్స్ పాప్–అప్ స్పేస్ లో కొలువుదీరిన డి సన్స్ పటోలా ఆర్ట్స వస్త్ర ప్రదర్శనను నగర సోషలైట్ సుషిల బొకడియా ప్రారంభించారు. విభిన్నమైన హ్యాండ్లూమ్ చీరలతో పాటు ముఖ్యంగా పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్రో త్పత్తులను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీయమని ఆమె అన్నారు. నేరుగా వీవర్ నుండి వినియోగదారునికి అందించేందుకు ఏర్పాటైన ఈ ప్రదర్శన ప్రతి ఒక్కరు సందర్శించి, చేనేతకారులను ప్రోత్సహించాలని సుషిల కోరారు. డి సన్స్ పటోలా ఆర్ట్స ఎక్స్పో నిర్వాహకుడు భవిన్ మక్వానా మాట్లాడుతూ నేత కార్మికులను ప్రోత్సహించడం తో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్ను అందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన సామాజిక లక్ష్యం అని వివరించారు. వెడ్డింగ్ ప్రత్యేక కలెక్షన్స్ వేదికగా ఈ షోలో రాజ్కోట , పటోలా దుపట్టా, పటోలా శాలువాలు, సింగిల్ పటాన్ చీరలు, సింగిల్ పటోలా దుప్పట, పటాన్ పటోలా చీరలు, సిల్క్ టిష్యూ పటోలా వంటి 10 వేల రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని , సిల్క్ కో–ఆపరేటివ్ సొసైటీలు తమ ఉత్పత్తులను వివిధ రాష్ట్రాల నుండి ప్రదర్శిస్తున్నాయని ఈ నెల 11 వ తేదీ వరకు ప్రదర్శన కొనసాగుతుంద నిర్వహకులు మీడియాకు తెలిపారు.

## జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిఐ నరసింహను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిఐ నరసింహను మర్యాదపూర్వకంగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు కలిశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో రాత్ర సమయంలో కొంతమంది యువకులు తిరుగుతూ కాలనీలలో వాళ్లు కాకుండా వేరే కాలనీలో వాళ్ళు వచ్చి అక్కడ రాత్ర సమయంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న అని అన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై పెట్రోలింగ్ పోలీసులు ద్వారా గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.

## రాహుల్‌గాంధీ సభకు భారీగా తరలివెళ్ళిన పాతబస్తీ కాంగ్రెస్ నేతలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్జీ,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న కుల గణనను పురస్కరించుకుని మంగళవారం కుల గణన కార్యక్రమాన్ని సమీక్షించేందుకు హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలోగల గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో జరిగే రాహుల్‌గాంధీ సభకు పాతబస్తీ కాంగ్రెస్ నేతలు తరలివెళ్ళారు. బేగంపేట్ ఏయిర్ పోర్ట్‌లో పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర నేతలు కె. వెంకటేష్,టి. చంద్రశేఖర్, మహ్మద్ మూసా ఖాసీం తదితరులుకల్సి రాహుల్‌గాంధీకి ఘన స్వాగతం పలికి, గాంధీ ఐడియాలజీ సెంటర్‌కు తరలివెళ్ళారు.



గఆల్వాల్ : ఫోటో రైటప్ వార్త, ఆల్వాల్ : కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ రాక సందర్భంగా బింపల్లి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశానికి మంగళవారం మల్కాజ్గిరి, ఆల్వాల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ ఎమ్ ఎల్. ఏ., మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ ఇంచార్జ్ మైనం పల్లి హన్మంతా రావు పిలువు మేరకు భారీగా తరలి వెళ్ళాయి. రాహుల్ గాంధీ బినపల్లి కార్యాలయానికి వచ్చే దారిలో సుచిత్ర వద్ద ఘనంగా స్వాగతిన్చారు.

## నవగ్రహ విగ్రహాల ధ్వంసానికి పాల్పడ్డ ముష్కరులను కఠినంగా శిక్షించాలి

### ★హిందూ దేవాలయాలను టార్గెట్‌చేస్తే సహించేది లేదు : బిజెపి జిల్లా ఉపాధక్షులు కాసుల వెంకటేష్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 05): శంషాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఎయిర్‌పోర్ట్ కాలనీ హనుమాన్ దేవాలయంలో నవగ్రహ విగ్రహాల ధ్వంసానికి పాల్పడ్డ ముష్కరమూకలను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ డిమాండ్ చేశారు. రోజురోజుకు హిందూ దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసాలు పెరుగుతున్నాయని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండ పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈమేరకు మంగళవారం కాసుల వెంకటేష్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారత్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నికులాలు, మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తుండగా కొన్ని అసాంఘీకశక్తులు మతఘర్షణలను ప్రేరేపించేలా హిందూ దేవాలయాలపై దాడులకు పాల్పడడం సహించరానిదన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీ హనుమాన్ దేవాలయంలో విగ్రహాల ధ్వంసానికి పాల్పడ్డవారిని గుర్తించి కఠిన ఛర్యలు చేపట్టాలని కాసుల వెంకటేష్ పోలీసుశాఖను కోరారు.

## పీస్ కమిటీ ప్రత్యేక సభ్యుడు ఠాకూర్ సురేందర్‌సింగ్‌ను అభినందించిన టాస్క్‌ఫోర్స్ అడ్మిన్ ఇన్‌స్పెక్టర్ జి. సంతోష్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వెస్ట్ జోన్ పరిధిలో జరిగిన బోనాలు,వినాయక నిమజ్జనం,రంజాన్,బక్రీద్,మొహర్రం పండుగలు ప్రశాంతంగా ముగియడంతో ఎంతో సహకారం అందించిన వెస్ట్‌జోన్ పీస్ కమిటీ స్పెషల్ సభ్యులు ఠాకూర్ సురేందర్‌సింగ్‌ను టాస్క్‌ఫోర్స్ నార్త్‌జోన్ అడ్మిన్ ఇన్‌స్పెక్టర్ గడాలే సంతోష్‌కుమార్ ప్రత్యేకంగా ఆయనను అభినందించారు.



: ఆల్వాల్ లో నాగులచవితి సందర్భంగా భక్తులు అంత్యంత భక్తి శ్రద్దలతో నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఆలయం లో ఉన్న పుట్టలో పాలు పోసి నాగదేవత ను పూజించారు.

## సెయింట్ గాబ్రియల్ సొసైటీ స్పోర్ట్సుకు... ఎంపికైన మాట్ పోర్టు జహనుమా విద్యార్థులు




చార్మినార్, మేజర్ న్యూస్: సెయింట్ గ్యాబ్రియల్ మాంట్ ఫోర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ నుంచి 11 వ తేదీ వరకు జరిగే వివిధ రాష్ట్రాల పోటీలకు సెంట్ మాథ్యూస్ పాఠశాల కు మాంట్ ఫోర్ట్ పాఠశాల హైదరాబాద్ కు చెందిన 21 మంది ఎంపిక కాబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడకు వెళ్లనున్నారు. సెయింట్ గాబ్రియల్ సొసైటీ ఆధ్వర్యంలో వివిధ రకాల క్రీడా పోటీలు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొంటున్నారు. 32 పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడా కార్యక్రమంలో పాల్గొంటున్నాయి. ఈ అవకాశం మాంట్ ఫోర్ట్,జాహనుమ విద్యార్థులు ఎంపిక కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులకు ప్రశంసలు కురిపిస్తున్నారు.పాఠశాల అసెంబ్లీ ఆవరణలో ఎంపిక కాబడిన విద్యార్థులకు ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు నూతన ఉత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ రెవరన్ బ్రదర్ ఎడ్వాడ్ రాజ్ వైస్ ప్రిన్సిపల్ డేవిడ్ కుజురు, ఫరీజా మహమ్మది వ్యాయామ ఉపాధ్యాయ బ్రా ఎందం మహేష్,జగదీష్ మరియు నాగేశ్వరి ఉపాధ్యాయ బ్రాఎందం సభ్యులు బాణావత్ రాజు మురళి రాథోడ్ గారు పాల్గొనడం జరిగింది.

## పూజ



నాగుల చవితి సందర్భంగా క్లాక్ టవర్ వద్ద నాగదేవతా గుడి లో మహిళలు పెద్ద సంఖ్యలోపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. :ముషీరాబాద్ మేజర్ న్యూస్